# అమెరికాలో సికింద్రాబాద్ యువతి దారుణ హత్య

## మేరీలాండ్‌లో అనుమానాస్పద స్థితిలో మృతి, మాజీ ప్రియుడిపై అనుమానం

సికింద్రాబాద్ / బోయిన్‌పల్లి, జనవరి 6 (ప్రజా జ్యోతి). అమెరికాలోని మేరీలాండ్ రాష్ట్రంలో 27 ఏళ్ల సికింద్రాబాద్ యువతి నికిత గొడిశాల అనుమా నాస్పద స్థితిలో హత్యకు గురైంది. ఆమె తన మాజీ ప్రియుడు అర్జున్ శర్మ నివాస అపార్ట్‌మెంట్‌లో మృతదేహంగా లభ్యమైంది. పోలీసుల ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, డిసెం బరు 31వ తేదీ రాత్రి 7.30 గంటల తర్వాత అర్జున్ శర్మ నికితను హత్య చేసినట్లు అనుమానిస్తున్నారు. అయితే హత్యకు గల స్పష్టమైన కారణాలు ఇంకా తెలియరాలేదని అధికారులు తెలిపారు. ఈ ఘటన అనంతరం అర్జున్ శర్మ జనవరి 2న భారత్‌కు పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు. అతడిని పట్టుకునేందుకు ఫెడంల్ అధికారుల సహకారం కోరినట్లు సమాచారం. నిందితుడి కోసం అంతర్జాతీయ స్థాయిలో గాలింపు




జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

బుధవారం 7, జనవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10





# ఎన్నికల నిర్వహణకు పూర్తి సన్నద్ధత అవసరం

## - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి జనవరి06(ప్రజా జ్యోతి): మున్సిపల్ ఎన్నికలను సమర్ధ వంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫ రెన్స్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచిం చారు. వార్డు వారీగా ఓటరు జాబితాలను పక్కాగా సిద్ధం చేయాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ముసాయిదా జాబితా ప్రదర్శించి



# విలీనం అంశాన్ని శాసనసభలో ప్రస్తావించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు ఘన సన్మానం



బోయిన్ పల్లి, జనవరి 6. (ప్రజా జ్యోతి): కంటోన్మెంట్ వికాస్ మంచ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న విలీనం పోరాటంలో భాగంగా, కంటోన్మెంట్ ప్రజల చిరకాల వాంఛ అయిన కంటోన్మెంట్ సివిల్ ప్రాంతాలను జిహెచ్ఎంసీలో విలీనం చేయాలనే అంశాన్ని రాష్ట్ర అత్యున్నత వేదిక అయిన శాసనసభలో ప్రస్తావించిన కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ను శాలువాతో ఘనంగా సన్మానించి, మిఠాయిలు తినిపించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్


వివరాల2లో..




# 29వ జాతీయ యువజన ఉత్సవం-2026లో పాల్గొననున్న తెలంగాణ యువజన బృందం

హైదరాబాద్ జనవరి 6 (ప్రజాజ్యోతి) 2026 జనవరి 9 నుంచి 12 వరకు ఢిల్లీలో జరగనున్న 29వ జాతీయ యువజన ఉత్సవం (ఎన్‌వైఎఫ్)-2026లో తెలంగాణ రాష్ట్ర యువజన బృందం పాల్గొననుంది. ːవికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ (వీబీవైఎల్?డీ) 2026ː కు ముందస్తు కార్యక్రమంగా కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఎంపికైన యువజన ప్రతినిధులను సన్మానించేందుకు తెలంగాణ ప్రభుత్వ యువజన


4లో.


# బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి


వివరాలు5లో






## నిరుపేదలకు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది

### -రూ.2,78,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధిని అందజేసిన బండి రమేష్

# కంటోన్మెంట్‌లో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతున్నాయి: బానుక నర్మద మల్లికార్జున్



**బోయిన్ పల్లి, జనవరి 6. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ మంగళవారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమావేశానికి హాజరైన ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులందరికీ హృదయపూర్వక నమస్కారాలు తెలిపారు. ఈ సమావేశాన్ని నిర్వహించడానికి ప్రధాన కారణం సికింద్రాబాద్ కంటోన్మెంట్ కు సంబంధించిన నిధుల అంశం, అభివృద్ధి కార్యక్రమాలు విలీనం అంశాలపై స్పష్టత ఇవ్వడమే అని పేర్కొన్నారు. కంటోన్మెంట్ నిధులు, అభివృద్ధి , విలీనం అంశాలపై ఎమ్మెల్యే శాసనసభలో ప్రశ్నించడం ఒక మంచి పరిణామమని అభిప్రాయపడ్డారు. అయితే ఈ అంశాలు చర్చలకే పరిమితం కాకుండా, అభివృద్ధి పనులు ఎక్కడా ఆగకుండా నిరంతరం కొనసాగుతున్నాయన్న విషయాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. గత పది నెలల కాలంలో సుమారు రూ. 15 కోట్ల వ్యయంతో కంటోన్మెంట్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టినట్లు తెలిపారు. రక్షణ శాఖ సర్వీస్ చార్జీల విషయానికి వస్తే, ఇటీవల కంటోన్మెంట్‌ను సందర్శించిన రక్షణ శాఖ సంయుక్త కార్యదర్శి రాకేష్ మిత్తల్ అదనపు కార్యదర్శిగా పదోన్నతి పొందిన సందర్భంగా, ఎంపీ ఈటెల రాజేందర్ ఆయన్ని కలసి, సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు రావలసిన సర్వీస్ చార్జీలు, అలాగే కేంద్ర ప్రభుత్వ గ్రాంట్‌ఉఇన్‌ఉఎయిడ్ నిధులను త్వరితగతిన విడుదల చేయాలని విజ్ఞప్తి చేసినట్లు ఆమె తెలిపారు. ఇక మరో ముఖ్యమైన అంశంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి కంటోన్మెంట్‌కు రావలసిన టిపిటి బకాయిలు గురించి ప్రస్తావించారు. ఈ బకాయిలు వెంటనే విడుదలైతే, అభివృద్ధి పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగుతాయని అన్నారు. ఎన్నికల సమయంలో కంటోన్మెంట్‌కు ప్రత్యేక నిధులు కేటాయిస్తామని ప్రకటించినప్పటికీ, ఆ నిధులు ఇప్పటివరకు ఎక్కడ ఉన్నాయన్న విషయంపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కంటోన్మెంట్‌ను జిహెచ్ఎంసిలో విలీనం చేస్తేనే అభివృద్ధి జరుగుతుందంటూ కాలయాపన చేయడం కంటే, ప్రస్తుత పరిస్థితుల్లో అవసరమైన ప్రత్యేక నిధులు తీసుకువచ్చే దిశగా ప్రయత్నాలు చేయడం ముఖ్యమని స్పష్టం చేశారు. విలీనం జరిగే అవకాశం ఉంటే, అది రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం పరస్పర సంప్రదింపుల ద్వారా నిర్ణయం తీసుకోవాల్సిన విషయమని తెలిపారు. తాగునీటి సరఫరా పరిస్థితిపై మాట్లాడుతూ, ప్రస్తుతం మూడు నుండి ఐదు రోజులకు ఒకసారి మాత్రమే నీటి సరఫరా జరుగుతోందని, క్షేత్రస్థాయిలో పర్యటించి కాలనీలు, బస్తీల్లో ప్రజలను అడిగితే వాస్తవ పరిస్థితి స్పష్టంగా తెలుస్తుందని అన్నారు. కాబట్టి ఈ అన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతంగా చేపట్టాలని ఎమ్మెల్యేను ఈ సందర్భంగా బానుక నర్మద కోరారు. ఈ పాత్రికేయుల సమావేశంలో బీజేపీ వార్డ్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## విలీనం అంశాన్ని శాసనసభలో ప్రస్తావించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు ఘన సన్మానం





**బోయిన్ పల్లి, జనవరి 6. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ వికాస్ మంచ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న విలీనం పోరాటంలో భాగంగా, కంటోన్మెంట్ ప్రజల చిరకాల వాంఛ అయిన కంటోన్మెంట్ సివిల్ ప్రాంతాలను జిహెచ్ఎంసీలో విలీనం చేయాలనే అంశాన్ని రాష్ట్ర అత్యున్నత వేదిక అయిన శాసనసభలో ప్రస్తావించిన కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ను శాలువాతో ఘనంగా సన్మానించి, మిఠాయిలు తినిపించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ వికాస్ మంచ్ నాయకులు మాట్లాడుతూ, కంటోన్మెంట్ ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదుర్కొంటున్న మౌలిక వసతుల లోపాలు, పరిపాలనా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు, కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధి కోసం ఏటా రూ. 50 కోట్ల ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ ప్రకటించాలనే అంశాన్ని శాసనసభలో ప్రస్తావించడం అభినందనీయమని పేర్కొన్నారు. అదేవిధంగా, ఎమ్మెల్యే శ్రీ గణేష్ శాసనసభలో ప్రస్తావించిన విలీన అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి సానుకూల నిర్ణయం తీసుకోవాలని కంటోన్మెంట్ వికాస్ మంచ్ విజ్ఞప్తి చేసింది. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలతో పాటు, కంటోన్మెంట్ ప్రాంతాలు జిహెచ్ఎంసీలో విలీనం అయిన అనంతరం ఇక్కడ కూడా ఎన్నికలు నిర్వహించాలని, అలాగే కంటోన్మెంట్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సూచించిన విధంగా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీని ప్రకటించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ వికాస్ మంచ్ ప్రధాన కార్యదర్శి సంకి రవీందర్ బాబుతో పాటు సభ్యులు రామడుగు దామోదర్, ఎలగంటి ప్రభు గుప్తా, అంబాల శ్రీనివాస్, మహమ్మద్ ఫసిద్దిన్, గిరి, సతీష్ కుమార్, ప్రవీణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 10న జరిగే ఉద్యమకారుల మహాసభలు జయప్రదం చేయండి తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ పిలుపు

**కుత్బుల్లాపూర్ జనవరి 6(ప్రజా జ్యోతి)** 10 న జరిగే ఉద్యమకారుల సభను జయప్రదం చేయాలని కోరుతూ నేడు జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ వద్ద సభ గోడ పత్రికను ఆవిష్కరించారు ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా ఎంతోమంది ఉద్యమించగా ఏర్పడేదే స్వరాష్ట్రం ఉద్యమా పార్టీ అని చెప్పుకొని 10 ఏళ్లు పరిపాలించిన ఉద్యమకారులను విస్మరించింది నాటి బి.ఆర్.ఎస్ ప్రభుత్వం. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయినా ఎన్నికల సమయంలో ఇచిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని ఇకనైనా మేల్కొని ఉద్యమకారులకు తగు న్యాయం చేసి సంక్షమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. సూర్యాపేటకు వేలాదిగా తరలి వచి సభలు జయప్రదం చేయాలని ఉద్యమ కారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రవీణ్ అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్,సీనియర్ జర్నలిస్ట్ ఎర్ర యాకయ్య, ఉద్యమకారులు వెంకటేశ్వర స్వామి ఆలయం ధర్మకర్త నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు గణేష్,జర్నలిస్ట్ నాయకులు డప్పు రామస్వామి, తోండా వెంకట్, రాములు,హరినాథ్ రావు,రజిత,రాజు,అంజి,కొమ్ము వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





## రామచంద్రగూడ గ్రామ ప్రజా సంక్షమ అభివృద్దే లక్ష్యం

### గ్రామంలో ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం

### గ్రామంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసిన గ్రామ ఉప సర్పంచ్ అంగోత్ భాస్కర్ నాయక్



**మహేశ్వరం, జనవరి 06,(ప్రజా జ్యోతి)** రామచంద్రగూడ గ్రామ ప్రజా సంక్షమ అభివృద్దే లక్ష్యం అని గ్రామ ఉప సర్పంచ్ అంగోత్ భాస్కర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేవేందర్ నాయక్ అన్నారు. మహేశ్వరం మండలం రామచంద్రగూడ గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడంతో నూతన ట్రాన్స్ఫార్మర్ ను ఉప సర్పంచ్ అంగోత్ భాస్కర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేవేందర్ నాయక్ కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉప సర్పంచ్ అంగోత్ భాస్కర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేవేందర్ నాయక్ మాట్లాడుతూ రామచంద్రగూడ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వారి సమస్యల పరిష్కరించడమే మా లక్ష్యం అని అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంగోత్ భాస్కర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేవేందర్ నాయక్, గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా డిల్లీ భాను ప్రసాద్

### తెలంగాణ రాష్ట్ర శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన



**మహేశ్వరం, జనవరి 06,(ప్రజా జ్యోతి)** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా డిల్లీ భాను ప్రసాద్ నియమితులయ్యారు. ఈ నెల 3, 4, 5, తేదీలలో శంషాబాద్ లో జరిగిన 44వ రాష్ట్ర మహాసభలలో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం అన్నోజిగూడ చెందిన డిల్లీ భాను ప్రసాద్ ని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు డా. రావులకృష్ణ, రాంబాబు లు ప్రకటించారు. ఈ సందర్భంగా భాను ప్రసాద్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో ఈబాధ్యతను అప్పజెప్పిన తెలంగాణ రాష్ట్ర శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించడం కోసం పని చేస్తానన్నారు. చదువుతో పాటు విద్యార్థి పరిషత్ లో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

## సీఐ వెంకటేశ్వర్లుని కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కల్వకొల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ




**మహేశ్వరం, జనవరి 06,(ప్రజా జ్యోతి)**రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, కల్వకొల్ గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన బక్కని లక్ష్మమ్మ మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు ను మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో తలెత్తే సమస్యలను కేసుల వరకు తీసుళ్లకుండా, పరస్పర అవగాహనతో శాంతియుతంగా పరిష్కరించుకునే విధంగా పోలీస్ శాఖ సహకారం అందించాలని సీఐ ని వారు విజ్ఞప్తి చేశారు. స్పందించిన సీఐ వెంకటేశ్వర్లు గ్రామ శాంతి, సౌహార్దం, ప్రజల భద్రతకు పోలీస్ శాఖ నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు బక్కని రవి మాదిగ,వార్డు సభ్యులు కాసాని శ్రీనివాస్ గౌడ్, ఎర్ర భాను ప్రసాద్, మాజీ వార్డు సభ్యులు అరడి రమేష్ యాదవ్, గుర్రంపల్లి మల్లేష్ యాదవ్, కాంటిస్టెంట్ వార్డు సభ్యులు బక్కని రాజు, కొండని కుమార్, పెంజర్ల భాస్కర్ పాల్గొన్నారు.అలాగే యూత్ సభ్యులు బడుసు ప్రవీణ్, పెంజర్ల రాజ్ కుమార్, అరవింద్, బక్కని అశోక్, మహేష్, కొండని బన్నీ, గట్టుపల్లి సింహాద్రి, బండి రాఘవేంద్ర, శ్రీను, భరత్ గౌడ్, ఎర్ర నవీన్, ఆశపల్లి సాకేత్, లోకేష్, బక్కని రవీందర్, బడుసు నాగరాజు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కూకట్ పల్లి బస్ డిపోలో ఘనంగా జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు

### డ్రైవర్లు తమ విధులను ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా డ్రైవింగ్ చేయాలి



**కూకట్ పల్లి, జనవరి 06 (ప్రజా జ్యోతి) :**జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం కూకట్ పల్లి డిపో ను కూకట్ పల్లి డీసీపీ వీరన్న సార్, బాలానగర్ ఏసీపీ గిరి ప్రసాద్ సార్ సందర్శించి డిపోలో పనిచేస్తున్న డ్రైవర్ ను ఉద్దేశించి భద్రతా పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. డ్రైవర్లు తమ విధుల పట్ల శ్రద్ధతో, ఆరోగ్యకరంగా ఉంటూ ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంక్ ఎండ్ డ్రైవింగ్ దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం డిపో మేనేజర్ డి హరి మాట్లాడుతూ కూకట్ పల్లి డిపో ను గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ప్రమాదాల సంఖ్య తగ్గిందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రమాదాల సంఖ్య జీరో కావాలని సూచించారు. డీసీపీ వీరన్న భద్రతా సూక్తి ప్రతిజ్ఞను డిపో ఉద్యోగులతో చేపి ంచారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ శ్రీలత, మెకానికల్ ఇంజనీరింగ్ బాలరాజ్, వెల్ఫేర్ కమిటీ మెంబర్లు లక్ష్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో నూతన స్టోర్లను ప్రారంభించిన రివర్ మొబిలిటీ



**హైదరాబాద్, జనవరి 06 (ప్రజా జ్యోతి) :** ఎలక్ట్రిక్ స్కూటర్ల ఉత్పత్తిదారు అయిన రివర్ మొబిలిటీ హైదరాబాద్ లో మూడు కొత్త స్టోర్లు ప్రారంభించినట్లు రివర్ మొబిలిటీ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ అరవింద్ మానీ ఒక ప్రకటనలో పేరొన్నారు. అయన మాట్లాడుతూ ఈ నూతన స్టోర్లను అత్తాపూర్, ఆర్సీపురం, హైటెక్ సిటీలలో ప్రారంభించినట్లు తెలిపారు. సన్ రైజ్ మోటోహైవ్ ఎల్ఎల్ పీ భాగస్వామ్యంతో ప్రారంభించిన ఈ స్టోర్లు కస్టమర్లకు రివర్ సంస్థ వారి విద్యుత్ స్కూటర్ ఇండీ సేవలను మరింతగా అందిస్తాయని తెలిపారు. సన్ రైజ్ మోటోహైవ్ ఎల్ఎల్ పీ డీలర్ భాగస్వాములు శివతేజ వర్మ, ఉత్తమ్ శ్రీకృష్ణ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రివర్ మొబిలిటీకి ప్రస్తుతం 45 ఆపరేషనల్ స్టోర్లు ఉన్నట్లు చెప్పారు. తెలంగాణలో ఈ విస్తరణ కీలక మైలురాయిగా నిలుస్తోందని అన్నారు.

# నిరుపేదలకు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది

### -రూ.2,78,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిదిని అందజేసిన బండి రమేష్



**కూకట్ పల్లి, జనవరి 06 (ప్రజా జ్యోతి) :** ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోగల పలు డివిజన్లో అనారోగ్యానికి గురైె ఆస్పత్రులలో చికిత్స పొందుతున్న నిరుపేదలు ఆర్థిక స్థోమత లేక కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేసుకోగా రూ. 2,78,000 వేల రూపాయలు మంజూరయ్యాయి. కూకట్ పల్లి నియోజకవర్గం లోని మూసాపేట్ డివిజన్ కి చెందిన యు.సాయమ్మ తండ్రి ఉప్పరి పోశెట్టి కి 60,000/- రూపాయలు, ఈశ్వరమ్మ భూపతి భర్త భూపతి బాలకృష్ణయ్య కి 60,000, అల్లాపూర్ డివిజన్ కి చెందిన అనంత్ రెడ్డి తండ్రి రామిరెడ్డి కి 60,000, మూసాపేట్ డివిజన్ కి చెందిన మీడియా మిత్రురాలు సుజాత తండ్రి వెంకటేశ్వర్ కి 38,000, ఫతేనగర్ డివిజన్ కి చెందిన మొహమ్మద్ యూసఫ్ ఉద్దీన్ తండ్రి అబ్బాస్ బీ 60,000 రూపాయల చెక్కులు మంజూరైనది. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా మంగళవారం రోజున కూకట్ పల్లి నియోజకవర్గం హేమ దుర్గ భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, విటల్ రెడ్డి, వరాహల స్వామి, నరసింహ యాదవ్, తిరుపతయ్య, సోను, అస్లాం, రాజేందర్, మస్తాన్ రెడ్డి, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వెనెజువేలా దేశ అధ్యక్షుడిని అమెరికా సామ్రాజ్యవాద దేశం బందించడం బరితెగింపే

### -క్రుడ్ అయిల్ దోచుకోవడం కోసమే వెనెజువేలా నీకోలాస్ మధురో దంపతుల కిడ్నామ్

### - సీపీఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్



**బాలానగర్, జనవరి 06 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని కూకట్ పల్లి లో వెనెజువేలా దేశానికి మద్దత్తు గా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ కార్యక్రమం లో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ ఒక దేశం మీద మరో దేశ ఆధిపత్యం చెయ్యడం కోసమే అని వేనెజువేలా అధ్యక్షులు నీకోలాస్ మధురో ని కిడ్నాప్ చేసి బందించారు అని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాద దేశం బలితెగింపు కీ పాల్పాడుతూ అడ్డు ఆదుపు లేకుండా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. వేనేజువేలా దేశంలో అత్యధికంగా ఆయిల్ ఉత్పత్తి అవుతుందని ప్రపంచ దేశాలు అన్నిటికి తెలిసిందే ఆ ఆయిల్ ని దోచుకోవడం కోసమే వెనెజువేలా దేశం పై దాడి చేసి 40 మందిని హతమార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరిన్ని దేశాలకు కూడా ఇదే ఖర్చు పడుతుందని హెచ్చరిస్తుంటే దేశాల మధ్య యుద్ధాలు తీసుకురావడానికి అమెరికా చూస్తున్నట్టు స్పష్టంగా కనిపిస్తుంది. అప్రజాస్వామికంగా వెనజువేల అధ్యక్షులు నికోలాస్ మధుర దంపతులను కిడ్నాప్ చేశారని వారిని వెంటనే విడుదల చేయాలని ప్రపంచ దేశాల మద్దతు వెనిజువేలా దేశానికి మేమున్నామని మద్దతిస్తున్నారు. మా దేశ ప్రధాని మౌనంగా ఉండడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సుంకాల పేరుతో భారతదేశాన్ని కూడా పదేపదే కవింపు చర్యలు చేస్తుంది. వెనుజువేల దేశానికి మద్దతుగా మన ప్రధాని నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బి.రాములు, చిన్నయ్య, సోమయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దినసరి కూలీ విషాదం...గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

### - మృతుడి వివరాల కోసం పోలీసుల విజ్ఞప్తి

**బాలానగర్, జనవరి 06 (ప్రజా జ్యోతి) :** జీవనోపాధి కోసం దినసరి కూలీగా పనిచేస్తున్న ఓ వ్యక్తి అస్వస్థతకు గురైె గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడి వివరాలు తెలియకపోవడంతో బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు అందించిన వివరాల ప్రకారం బాలానగర్ ఆనంద్ భవన్ ఎదురుగా ఉన్న లేబర్ అడ్డా వద్ద నివసిస్తూ, దినసరి కూలీ పనులు చేసుకునే కట్టప్ప (52) అనే వ్యక్తి సోమవారం మధ్యాహ్నం తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. అనారోగ్యంతో బాధపడుతున్న కట్టప్పను గమనించిన అదే అడ్డకు చెందిన ఆటోడ్రైవర్ మహమ్మద్ ఫక్రుద్దీన్ వెంటనే స్పందించి, 108 అంబులెన్స్ సహాయంతో చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఫక్రుద్దీన్.. షైక్ హమీద్‌ను మృతుడికి తోడుగా ఆసుపత్రికి పంపించాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అదే రోజు సాయంత్రం 3:45 గంటలకు కట్టప్ప మృతి చెందినట్లు వైద్యులు ధృవీక రించారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం మార్చ్యారీకి తరలించారు. మృతుడు నలుపు పూల రంగు చొక్కా ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. మృతి చెంది న వ్యక్తి వివరాలు తెలిసి నవారు ఎవరైనా ఉంటే, దయచేసి బాలా నగర్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని సంప్రదించవలసిందిగా సీఐ నర్సింహా రాజు కోరారు.



## కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్ నూతన సంవత్సర వేడుకలు ఉ హన్మంత్ రెడ్డి శుభాకాంక్షలు

**కుత్బుల్లాపూర్ జనవరి 6(ప్రజా జ్యోతి)** నూతన సంవత్సర సందర్బంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళ నాయకురాళ్లు, ఐ న్ టి యూ సి నాయకులు, మైనారిటీ నాయకులు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతు నియోజకవర్గ ప్రజలు నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని, ఆశలు ఆశయాలూ తీర్చే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షస్తున్నాను. నియోజకవర్గ ప్రజలు, అందరికి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు



# 29వ జాతీయ యువజన ఉత్సవం-2026లో పాల్గొననున్న తెలంగాణ యువజన బృందం



**హైదరాబాద్ జనవరి 6 (ప్రజాజ్యోతి)** 2026 జనవరి 9 నుంచి 12 వరకు ఢిల్లీలో జరగనున్న 29వ జాతీయ యువజన ఉత్సవం (ఎన్‌వైఎఫ్)– 2026లో తెలంగాణ రాష్ట్ర యువజన బృందం పాల్గొననుంది. ঃవికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ (వీబీవైఎల్?డీ) 2026ঃ కు ముందస్తు కార్యక్రమంగా కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఎంపికైన యువజన ప్రతినిధులను సన్మానించేందుకు తెలంగాణ ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ సమన్వయంతో ঃమై భారత్ తెలంగాణঃ ఈ రోజు తెలంగాణ లోక్‌భవన్‌లో (రాజ్ భవన్) వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించింది. 29వ జాతీయ యువజన ఉత్సవం 2026లో పాల్గొనడానికి తెలంగాణ నుంచి మొత్తం 68 మంది యువజన ప్రతినిధులు ఎంపికయ్యారు. వీరిలో ঃవికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ঃ విభాగంలో 45 మంది.. సాంస్కృతిక విభాగంలో 23 మంది ప్రతినిధులు ఉన్నారు. దేశవ్యాప్తంగా వచ్చే 3,000 మందికి పైగా యువతతో కలిసి వీరు ఈ ఉత్సవంలో పాల్గొంటారు. గౌరవనీయులైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో ঃవికసిత్ భారత్ ఏ2047ঃ నిర్మాణానికి సంబంధించిన వినూత్న ఆలోచనలను వీరు పంచుకుంటారు. 2026 జనవరి 12న ఢిల్లీలోని భారత్ మండపంలో ఈ ఉత్సవ ముగింపు వేడుకలు జరగనున్నాయి. ఈ ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ యువ ప్రతినిధులతో మాట్లాడారు. దేశ నిర్మాణానికి సంబంధించిన ఆలోచనలను ప్రధాన మంత్రి ముందు ఆత్మవిశ్వాసంతో పంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. యువజన ప్రతినిధులకు ঃవికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ (వీబీవైఎల్?డీ) 2026ঃ లక్ష్యలు, ప్రాముఖ్యతను తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఏటీజీ) ఉపాధ్యక్షులు–కార్యనిర్వాహక డైరెక్టర్, యువజన సర్వీసుల కమిషనర్ (ఇన్‌ఛార్జ్) డాక్టర్ ఏ. సోనీబాల దేవి (ఏఎఫ్ఎశ్) వివరించారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ కార్యనిర్వాహక డైరెక్టర్ శ్రీ కే. వేణుగోపాల్ రావు, మై భారత్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ జీ. రాజేష్, హైదరాబాద్ జిల్లా యువజన అధికారి ఖుష్బూ గుప్త, రంగారెడ్డి జిల్లా యువజన అధికారి టీ. ఇషయా, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామాల్లో పాత కాంగ్రెస్ కమిటిలే కొనసాగుతాయి

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ
- మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం
- నూతన కమిటీలు ఎన్నుకున్నా కమిటీలు చెల్లవు
- ఎలాంటి కమిటీలు వేసిన పార్టీ వాటిని రద్దు చేస్తుంది
- గ్రామాల్లో పాత అధ్యక్ష, కార్యదర్శులే కొనసాగింపు



**యాచారం, జనవరి 06 (ప్రజాజ్యోతి):** అన్ని గ్రామాల్లో ఇదివరకు ఉన్న కాంగ్రెస్ గ్రామ కమిటీలే కొనసాగుతాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ చెప్పారు. మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నరసింహ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కమిటీ ఎన్నికలు పూర్తయ్యే వరకు గ్రామాల్లో పాత అధ్యక్ష, కార్యదర్శులే కొనసాగుతారని అన్నారు. రానున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో ఎమ్మెల్యే రంగారెడ్డి ఆదేశాల మేరకు పార్టీ బీఫామ్ పొందిన అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ ఎన్నికల్లో గ్రామాల్లో చాలామంది కార్యకర్తలు ఇతర పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు మద్దతు ఇచ్చి గెలిపించారన్నారు. ఈ క్రమంలో కార్యకర్తలు మనస్పర్ధలతో విడిపోయి అధ్యక్ష కార్యదర్శులను మార్చాలన్న ఆలోచన సరైంది కాదన్నారు. మండల అధ్యక్షుడికి ఏ సమాచారం తెలపకుండా మొండిగౌరెల్లిలో గ్రామ శాఖ అధ్యక్షన్ని ఎన్నుకొని కమిటీ వేయడం ఏమిటని ప్రశ్నిస్తూనే మండల, జిల్లా కమిటీ ఆ ఎన్నిక చెల్లదని చెప్పారు. కొత్త కమిటీలు ఏర్పాటు చేసేంతవరకు అన్ని గ్రామాలలో పాత కమిటీలు కొనసాగుతాయన్నారు. పార్టీ అధిష్టానానికి తెలియకుండా కమిటీలు వేసిన వాటిని రద్దు చేయడంతో పాటు ఎన్నికకు సహకరించిన వారి పై క్రమశిక్షణ చర్యలతో పాటు పార్టీ నుండి సస్పెండ్ చేసేలా పార్టీ చర్యలు తీసుకుంటుందన్నారు.

# మహేశ్వరం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

- 4,5,6 వార్డులలో అధికారులతో కలిసి పర్యటించిన
- మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్



**మహేశ్వరం, జనవరి 06, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా అని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ అన్నారు. మహేశ్వరం గ్రామంలో పాలక వర్గంతో కలిసి 2వ రోజు సర్పంచ్ మునగపాటి నవీన్ పర్యటించారు. మహేశ్వరంలో గ్రామంలో నీళ్లు, విద్యుత్తు, పారిశుధ్య, రోడ్ల సమస్యలను తెలుసుకోవడాని 2వ రోజు 4,5,6 వార్డులలో అధికారులు, వార్డు సభ్యులు సిబ్బందితో కలిసి పర్యటించి వివరాలు సేకరించిన మహేశ్వరం గ్రామ పంచాయతీ సర్పంచ్ మునగపాటి నవీన్ ఈసందర్భంగా సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు తెలుసుకోవడానికి వార్డుల్లో పర్యటిస్తున్నానని వేసవికాలం రాబోతుంది కాబట్టి మంచినీటి సమస్యలు లేకుండా చేయడానికి కృషి చేస్తున్నానని అలాగే విద్యుత్తు వీధి దీపాలు రోడ్లు అలాగే పారిశుధ్యం పై దృష్టి పెట్టానని అతి త్వరలో వీటన్నింటిని పరిష్కరించి మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి సహాయ సహకారాలతో మహేశ్వరం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈకార్యక్రమంలో మహేశ్వరం గ్రామ ఉప సర్పంచ్ జొరల రమేష్,వార్డు సభ్యులు టీంగిరికారి బేబీ, పోల్కం సునీత, అవులకాడి కిష్టమ్మ, స్వర్ణగంటి సంజీవ,ఆజం, కాడమోని స్వాతి ప్రభాకర్, వత్తుల షాలిని, దిద్దేల శ్రీశైలం, కాకి పరమేష్,ఆకుల వీరబాబు, సున్నం స్వప్న కృష్ణ, జాటవత్ రుకేశ్, రెవెళ్ల చెంద్రమౌళి మాజీ వార్డు సభ్యులు ఒగ్గు లింగం గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ లో రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమం..





**కుషాయిగూడ, జనవరి 6 (ప్రజాజ్యోతి)** కుషాయిగూడ, ఈసీఐఎల్, కాప్రా పరిధిలోని నారాయణ స్కూల్, కాల్ పబ్లిక్ స్కూల్ ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, స్థానిక ప్రజలకు రోడ్డు భద్రతా నియమాల పై అవగాహన కల్పించారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని, వేగ నియంత్రణ పాటించడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను కచ్చితంగా అనుసరించడం ఎంతో ముఖ్యమని వివరించారు. ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరుగుతున్న ప్రమాదాలపై ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల అనేక విలువైన ప్రాణాలు రోడ్డుపై కోల్పోతున్నారని ఇటువంటి ప్రమాదాలు కుటుంబాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని విద్యార్థులకు, స్థానికులకు స్పష్టంగా వివరించారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ప్రజల్లో మార్పు తీసుకురావడానికి దోహదపడతాయని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ట్రాఫిక్ ఎస్ఐలు రుద్వీర్ కుమార్, మధు, భాస్కర్, లింగారెడ్డి, ఆసీస్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో దళితుల భూములు మరియు ప్రభుత్వ భూములను రక్షించాలని ప్రజా సంఘాల వినతి



**కుత్బుల్లాపూర్ జనవరి 6(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో ప్రభుత్వ భూమిని మరియు దళిత భూములను కాపాడాలని ప్రభుత్వ భూమి కబ్జా చేస్తున్న దళారులపై చర్యలు తీసుకోవాలని దళిత సంక్షమ సంఘం ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి వినతిపత్రం ఇచ్చారు భూకబ్జాదాల్లో దళారులు నిరుపేదలను మోసం చేసి ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా విక్రయిస్తున్నారని వివరించారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ప్రభుత్వ రెండు పడకల గదులను కేటాయించాలని అదే విధంగా జగద్గిరిగుట్టకు మంజూరైన గురుకుల కాలేజీని ఆర్టీసీ డిపో హాస్పిటల్ స్థలం కేటాయించాలని వెంకటరామిరెడ్డి నగర్ నుండి దేవ బస్తి బీరప్ప నగర్, జగదిరిగుట్ట మద్దూర్ నగర్ సిసల బస్తి రోడా మేస్త్రి నగర్ షాపు నగర్ వరకు లింకు రోడ్డు వేసి ప్రజా రవాణాను మెరుగుపరచగలరు దాదాపు 30 బస్తీలకు సౌకర్యం కలుగుతుంది గాజుల రామారం మెట్టు కానుగూడలో ఎస్సీ ల స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని దళారులు కబ్జా పెట్టిన ఎస్సీల భూమిని తిరిగి అప్పజెప్పాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో దళిత సంక్షమ సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బుధాల అమర్ బాబు మేడ్చల్ జిల్లా షెడ్యూల్ కులాల విజిలెన్స్ కమిటీ నెంబర్ భుదాల బాబురావు అఖిల భారత రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడు అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షులు డాక్టర్ అవి జె జేమ్స్ జాతీయ దళిత సంక్షమ సంఘం యువజన విభాగం బి ఆనంద్ బాబు దళిత నాయకుడు మెట్ కాన్ గూడెం సత్యనారాయణ తదితరులు మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ మను చౌదరికి వినతిపత్రం ఇచ్చారు

# ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడి గా రాఘవేంద్ర



**కుత్బుల్లాపూర్ జనవరి 6(ప్రజా జ్యోతి)** ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా కూకట్ పల్లి విద్యార్థి అటొక్ రాఘవేంద్ర ఎన్నికయ్యారు. ఈ నెల 3,4,5 తేదీలలో శంషాబాద్ లో జరిగిన 44వ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర అధ్యక్షులు డా రావల కృష్ణ సార్ నూతన కార్యవర్గంను ప్రకటించగా, కూకట్ పల్లి నుండి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రాఘవేంద్ర, తరుణ్, శివమణి దక్కింది. రాఘవేంద్ర గతంలో కూకట్పల్లి నగర సంయుక్త కార్యదర్శిగా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంఛార్జీగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గం లో అవకాశం కల్పించిన రాష్ట్ర శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపా రు. రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యల నుపరిష్కరించడంలో, వి ద్యార్థులలో జాతీయవాదం పెంచడానికి కృషి చేస్తామని తెలిపారు. నాయకులు యువజన నాయకులు పలువురు అభినందనలు తెలిపారు.

# బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి

## - జనరల్ సైట్రరీ కోట్ల వాసుదేవ్
## - అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ మాదిరిగానే బీసీ సబ్ ప్లాన్ బీసీ సమగ్ర అభివృద్ధి కోసం నిధులను విడుదల చేయాలని సరూర్నగర్ మండల ఎమ్మార్వో కి రంగారెడ్డి జిల్లా జనరల్ సైట్రరీ మరియు అధికార ప్రతినిధి కోట్ల వాసుదేవ్ బొంగు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో బీసీల సమగ్ర అభివృద్ధి కోసం నిధులు కేటాయించినట్టే కేటాయించి ఆ నిధులను ఇతర అవసరాలకు వాడుకోవడం జరిగిందని అన్నారు మెజార్టీ ప్రజలైనటువంటి బీసీల సమగ్ర అభివృద్ధి కోసం నిధులు ఖర్చు చేస్తామని బీసీలకు స్కాలర్ షిప్ ఫీజు రియంబర్స్మెంట్, బిసి కార్పొరేషన్లకు లోన్లు, సబ్ ప్లాన్ నిధులు ప్రతి బడ్జెట్ లో కేటాయిస్తారు. ఆ కేటాయించిన నిధులు నుండి వార్షిక బడ్జెట్ లో కాగితాల రూపంలో జీవోలు విడుదల చేసి బీసీలకు నిధులు కేటాయిస్తున్నమని ప్రభుత్వాలు చెప్తారు. ఆ నిధులను ఇతర అవసరాల కోసం వాడుకుంటూ బీసీల అభివృద్ధికి అవసరాలకు నిధులను ఇవ్వరు. ఏళ్ల తరబడి అధికారుల చుట్టూ నాయకుల చుట్టూ తిప్పించుకుంటూ కాలయాపన చేస్తూ ఉంటారు బీసీ వర్గాలకు న్యాయం చేయాలి. ప్రభుత్వం వెంటనే బీసీ సబ్ ప్లాన్ను నిధులను అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేసింది. రాష్ట్రంలో బీసీలు అధిక జనాభా ఉన్నప్పటికీ బీసీలను అన్ని రంగాలలో చిన్న చూపు చూస్తూ



అభివృద్ధి సంక్షమం పేరిట బీసీలను దూరం చేస్తుందని అన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఇప్పటికైనా కళ్లు తెరిచి బీసీలకు జరుగుతున్నా అన్యాయం పైన దృష్టిసారించి బీసీల సమగ్ర అభివృద్ధి కోసం బీసీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం కాకుండా వారికి కేటాయించిన నిధులు వారి కోసమే ఖర్చు చేయాలని లేనియెడల 2028 లో జరిగే ఎన్నికలలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారులకు వస్తుంది మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా బడ్జెట్ ను మా వర్గాల కేటాయించుకుంటాం మా నిధులను సంక్షమ ఫలాలకు ఖర్చు చేస్తాం మీ అగ్రకుల ప్రభుత్వమును గద్దె దింపుతామని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్ ,కొత్తపేట డివిజన్ అధ్యక్షులు స్వామి ముదిరాజ్ గారు, చంపపేట్ డివిజన్ అధ్యక్షులు సందీప్ , సంపత్, యువ నాయకులు అంజన్ కుమార్ పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలతో నిరుపేదలకు వైద్యం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** కాలనీలలో నివసించే పేద ప్రజల కోసం కు ఉచిత వైద్య శిబిరాన్ని అందించాలనే సదుద్దేశంతో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సంఘం నాగోల్ వారి సారధ్యంలో లైఫ్ స్ప్రింగ్ హాస్పిటల్ నాగోల్ వారి సౌజన్యంతో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని టీపీసీసీ కార్యదర్శి ఉప్పల శ్రీనివాస గుప్త, గోల్కొండ మైసయ్య ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో డి జి ఓ వైద్య నిపుణులు డాక్టర్ భాగ్యలక్ష్మి పాల్గొని మహిళాకు సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే ఫిజియోథెరపీ డాక్టర్ స్వాతి డాక్టర్ అరుణ అనూష తదితర డాక్టర్లు పాల్గొని బీపీ షుగర్, ఈసీజీ మొదలైన వైద్య పరీక్షలు నిర్వహించారు. బస్తీ వాసులు అన్ని రకాల వైద్య పరీక్షలను సద్వినియోగించుకోవాలని ఉప్పల శ్రీనివాస్ గుప్త సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు డప్పు వినోద్ కుమార్ ప్రధాన కార్యదర్శి కత్తుల అనిల్ కుమార్ కోశాధికారి డప్పు సాయికిరణ్, డప్పు నరసింహరాజు సగ్గుశంకర్ డప్పు పోచయ్య లక్ష్మయ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ సగ్గు వేణుగోపాల్ సాయిరాం ముఖ్య సలహాదారు డప్పు విజయ్ కుమార్ అనిల్ మధుసూదన్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

## - నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి

**- తలకొండపల్లి జనవరి06 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యకుడిగా తాండ్ర గ్రామానికి చెందిన కాయితి ఆశాదీప్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి ఆశాదీప్ రెడ్డిని తన నివాసానికి స్వయంగా ఆహ్వానించారు. ఎంపీ మల్లు రవి ఆహ్వానం మేరకు మంగళవారం హైదరాబాద్ లోని తన నివాసంలో ఆశాదీప్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆశాదీప్ రెడ్డిని బోకేతో ఘనంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ ఈ విజయం ఆశాదీప్ రెడ్డి కష్టానికి నిదర్శనమని,రానున్న ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే ఉత్సాహంతో పార్టీ క్లీన్ స్వీప్ చేయాలని వారు పిలుపునిచ్చారుఅబశ్రీశ్రీ. ఆశాదీప్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షుడి పదవి కైవసం చేసుకోవడం నియోజకవర్గ పార్టీ శ్రేణుల్లో కొత్త నూతనోత్తేజాన్ని నింపిందని హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు పాత పద్ధతులకు స్వస్తి చెప్పి,కొత్త



ప్రణాళికలతో గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాయితి సాయి రెడ్డి,టిపిసిసి కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్,వెల్దండ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్,ఆమనఅబశ్రీశ్రీగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట నర్సింహా,వివిధ గ్రామాల నూతన సర్పంచులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ జన్మదినం

### - అన్నదాన కార్యక్రమం నిర్వహించిన గణేష్ ముదిరాజ్

**శేరిలింగంపల్లి,జనవరి 06 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ జన్మదినం సందర్భంగా మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మియాపూర్ లోని అనాధశ్రమం లో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి బిక్షపతి యాదవ్ చేసిన సేవలు మరువలేనివి, అలాంటి గొప్ప వ్యక్తి పుట్టిన రోజు సందర్భంగా మా వంతు సాయంగా ఈ అన్నదానం చేయడం ఆదర్శంగా భావిస్తున్నట్లు అయన తెలిపాడు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, అందరి ఆశీస్సులు అయన పై ఉండాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నట్లు పేర్కొన్నాడు. అంతకు ముందు మసీద్ బండలోని బిజెపి కార్యాలయం లో కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ తో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రాఘవేంద్ర రావు,జాజేరావు శ్రీను,కొంచె శివరాజ్ ముదిరాజ్, రాము, శేఖర్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు లింగరావుపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

### -కంటి వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోండి
### -లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి



**తలకొండపల్లి జనవరి06 (ప్రజాజ్యోతి):** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి(రామకృష్ణాపురం) గ్రామాలలో ఎల్. వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి సహకారంతో గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించనున్నారు. ఈ ఉచిత కంటి వైద్య శిభిరాన్ని లింగరావుపల్లి(రామకృష్ణపురం) గ్రామాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామంలోని వృద్ధులు,మహిళలు,పిల్లలు అందరూ ఉచిత కంటి శిబిరానికి వచ్చి అవసరమైన కంటి పరీక్షలు,శాస్త్ర చికిత్సలు చేయించుకోవాలని సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు..

## ఎర్రమట్టి అక్రమ రవాణాపై ఉక్కుపాదం

### సీఐకి సమాచారం.. తక్షణ చర్యలు



### తీసుకోవాలని డిమాండ్.

**షాబాద్ జనవరి 6( ప్రజాజ్యోతి)** : రంగారెడ్డి జిల్లా, షాబాద్ మండలం రుద్రారం గ్రామంలో జరుగుతున్న అక్రమ ఎర్రమట్టి రవాణాపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అధికారులకు వినతులు అందాయి. గ్రామ పరిధిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎర్రమట్టి తవ్వకం, రవాణా జరుగుతోందని ఆరోపిస్తూ ఎమ్మార్వో గారికి లిఖిత పూర్వకంగా వినతిపత్రం సమర్పించారు. అక్రమ రవాణా వల్ల పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటోందని, గ్రామ రహదారులు ధ్వంసమవుతున్నాయని, ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడుతోందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై వెంటనే తనిఖీలు నిర్వహించి, వాహనాలను సీజ్ చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదే సమయంలో ఈ అక్రమ ఎర్రమట్టి రవాణా వ్యవహారంపై సంబంధిత సీఐ గారికి కూడా పూర్తి సమాచారం అందించి, చట్టపరమై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. రెవెన్యూ, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేసి అక్రమ రవాణాకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరికలు కూడా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అక్రమ ఎర్ర మట్టి రవాణాను వెంటనే అరికట్టాలని కోరుతూ బీసీ సేన షాబాద్ మండల యువజన అధ్యక్షుడు బండ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో గారికి లిఖిత వినతి పత్రం అందజేయడం జరిగింది అలాగే అక్రమ రవాణా వ్యవహారంపై సంబంధిత సీఐ గారికి కూడా పూర్తి వివరాలు తెలియజేసి

# ఉరి వేసుకుని యువతి ఆత్మహత్య



**యాచారం, జనవరి 06 (ప్రజాజ్యోతి):** మేడిపల్లినక్కర్తలో ఓ యువతి ఉరివేసుకొని తనువు చాలించింది. మంగళవారం మేడిపల్లిలోని హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ సీఐ సత్యనారాయణ, మృతురాలి తల్లి పోతురాజు అలివేలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అలివేలు కుమార్తె పూజ (17) కార్తికేయ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. గత నాలుగు నెలలుగా పూజ అదే సామాజిక వర్గానికి చెందిన మహేష్ (20) ప్రేమించుకుంటున్నారు. విషయం తెలుసుకున్న తల్లి.. పూజతో ఇలా చేయడం మంచిది కాదని చెప్పడంతో పూజ ప్రవర్తనలో మార్పు వచ్చింది. అయితే ఇది ఇలా ఉండగా ఈ నెల 5న పూజను ప్రేమిస్తున్న మహేష్.. అలివేలు తండ్రి నారయ్యకు ఫోన్ చేయడంతో పూజ ఫోన్ లేపి సంభాషించింది. సంభాషణలో మహేష్ పూజను బెదిరిస్తూ తనను ప్రేమించి పెళ్లి చేసుకోవాలని లేదంటే తాను ఆత్మహత్య చేసుకుంటానని చెప్పాడు. దీంతో పూజా కలత చెంది మంగళవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన ఇరుగుపొరుగు వారంతా చికిత్స కోసం లిమ్స్ ఆస్పత్రికి తరలించారు. విధుల్లో ఉన్న డాక్టర్లు పూజను పరీక్షంచి పూజ అప్పటికే మరణించిందని నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

# కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు పట్టుకొమ్మల నిలవాలి

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి



**షాబాద్ జనవరి 6(ప్రజా జ్యోతి)**కాంగ్రెస్ కార్యకర్తలు పట్టుకొమ్మల పనిచేయాలని కాంగ్రెస్ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సమావేశంలో మాట్లాడుతూ అతి త్వరలో షాబాద్ మండలంలోని అన్ని గ్రామాల కార్యకర్తల యువత సంఘం సభ్యుల నాయకులతో కలిసి పెద్దలు ఎమ్మెల్యే కాలేయాదయ్య మధుసూదన్ రెడ్డి పామెన బీమ్ భరత్ పెద్ద ఎత్తున కార్యకర్తల సమావేశం నిర్ణయించి కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఈ సమావేశముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ పథకాలు ప్రజలకు ఉపయోగపడ్డాయని వివరించే విధంగా సమావేశం నిర్ణయిస్తామని ఆయన తెలిపారు.

# చీపునుంతలలో నట్టల నివారణ మందులు పంపిణీ



**తలకొండపల్లి జనవరి 06 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో పశువైద్య అధికారి విజయ్ కుమార్ అధ్వర్యంలో గొర్రెల,మేకలకు చేపట్టిన నట్టల నివారణ మందుల పంపిణీని గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ ఆశన్న మంగళవారం ప్రారంబించారు.గ్రామంలోని గొర్రెల,మేకల పెంపకందారులకు ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా సర్పంచ్ గుజ్జుల లక్మమ్మ ఆశన్న మా టట్లాడుతూ..రెండు సంవత్సరాల నుండి గొర్రెలకు,మేకలకు నట్టల మందులు రాక గొర్రెలు,మేకలు రోగాల బారిన పడి కోలుకోలేక వర్షాకాలంలో మృత్యువాత పడ్డాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి రాజు,వార్డు సభ్యులు మెడమోని రాజు,వంకూరి శ్రీరాములు,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మిడత చెన్నకేశవులు, గోపాలమిత్ర సభ్యులు నవీన్,సునీల్,మీసాల చెన్నయ్య,జంగయ్య,పర్వతాలు,శివ ,చెన్నకేశవులు, శ్రీరాములు,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చావు సమస్యకు పరిష్కారం కాదు

## – సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం



**శేరిలింగంపల్లి, జనవరి 06 (ప్రజాజ్యోతి):**ఇటీవల బడికి వెళ్లేందుకు సిద్ధం కావాలని తల్లిదండ్రులు చెప్పడంతో అందుకు ఇష్టంలేని బాలుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో జరిగింది. చదువుల ఒత్తిడితో ఇక జీవితంలో ఏమీ లేదననే రీతిలో విద్యార్థులు తమకు తాముగా మరణ శాసనం రాసుకుంటున్నారు. జీవితంలో పరీక్షలు అనేవి ఒక భాగం మాత్రమే అని.. పరీక్షలే జీవితం కాదు. కేవలం చదువే జీవితం కాదు.చదువు లేకున్నా విషయజ్ఞానాన్ని, హార్డ్ వర్క్, ప్యాషన్ ను నమ్మి ఎంతో మంది జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించారు.నిరుపేద కుటుంబంలో పుట్టి.. చెప్పులు కుడుతూ వీధి దీపాల కింద చదివి అబ్రహాం లింకన్ అమెరికన్ ప్రెసిడెంట్ అయ్యారు. జీవితంలో పెద్దగా చదువు లేనప్పటికీ పట్టుదల, కృషి ఉంటే గొప్పవారు కావచ్చని శ్రీనివాస రామానుజన్, రజనీకాంత్, నవాజుద్దీన్ సిద్దికీ, మార్క్ ట్వెయిన్, స్టీవ్ జాబ్స్, షేక్ స్పియర్, మైఖేల్ ఫారడే, గ్రెగర్ మెండల్, విన్ స్టన్ చర్చిల్, అబ్రహాం లింకన్, ఆల్బర్ట్ ఐన్ స్టీన్ తదితరులు నిరూపించారు.ర్యాంకులు, మార్కులు, తోటి విద్యార్థులతో పోలికలు ఇవన్నీ కలగలిపి విద్యార్థులను తీవ్రమైన ఒత్తిడిలోకి నెట్టేస్తున్నాయి.బతకడం కోసం,విజ్ఞానం కోసం నేర్చుకోవాల్సిన చదువులు యువతను మానసిక ఒత్తిడికి గురిచేసి వారిని ఆత్మహత్యల వైపు నడిపిస్తుండడం బాధాకరం. ర్యాంకుల కోసం నిత్యం పుస్తకాలతో కుస్తీ పడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. దేశమంతటా వెలుగుచూస్తున్న విద్యార్థుల బలవన్మరణాలు సామాజిక రుగ్మతగా పరిణమిస్తున్నాయి. చదువు మనిషిని సంస్కరించాలి.. చదువు జీవన వికాసానికి ఉపయోగపడాలి కానీ జీవన వినాశనానికి కాదు.

**బౌన్స్ బ్యాక్..**

జీవితంలోనైనా, ఆటలోనైనా గెలుపోటములు సహజం. ఓటమిని చూసి భయపదొద్దు.. అధైర్యపడొద్దు, క్రుంగిపోవద్దు. ఆత్మన్యూనత భావానికి లోనూ కావద్దు. అపజయం నుంచి నేర్చుకొని బౌన్స్ బ్యాక్ కావాలి. వైఫల్యాలే రేపటి విజయానికి బంగారు బాటలు చరిత్రలో గొప్పగొప్ప వాళ్లంతా ఓటమి రుచి చూసిన వారే. ఓటమి ఎన్నో గెలుపు పాఠాలను నేర్పుతుంది. తాము ఎక్కడ తప్పు చేస్తున్నామని ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి.మిక్కీమౌస్ క్యారెక్టర్ సృష్టికర్త వాల్ట్ డిస్నీ, అబ్రహాం లింకన్, బల్బు కనిపెట్టిన థమస్ ఆల్వా ఎడిసన్, టెలిఫోన్ కనిపెట్టిన అలెగ్జాండర్ గ్రాహంబెల్, విమానాన్ని కనిపెట్టిన రైట్ బ్రదర్స్ , పర్వాతారోహకుడు టెంజింగ్ నార్గే తదితరులందరూ ఓటమిని ఒప్పుకోలేదు.మళ్లీ మళ్లీ ప్రయత్నించి తాము అనుకున్న లక్షలను సాధించారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకువెళ్లాలి. భవిష్యత్తు గురించి ప్రణాళికలు రచించుకోవాలి. మనం ఎంచుకున్న రంగంలో ఎదివరకే విజయం సాధించిన వారి సూచనలు తీసుకోవాలి.

**సైబరాబాద్ పోలీసుల సూచనలు..**

మీ పిల్లల మార్కులు, ర్యాంకుల కంటే కూడా వారి జీవితం, వారి యొక్క జీవించే హక్కు, వారు జీవించి ఉండడం మీకు అత్యంత ప్రాధాన్యమైనదని మీరు గుర్తించండి.ప్రెషర్ కుక్కర్ చదువులు విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తాయి.మార్కులు, ర్యాంకుల వేటలో విద్యార్థులపై ఒత్తిడి చేయడం మొదటికే చేటు చేస్తుంది.మార్కులు జీవితనైకి భవిష్యత్తు కి కొలమానం కాదని వారికి అర్థమయ్యేలా విడమర్చి చెప్పాలి.పరీక్షల్లో ఫెయిల్ అయినంత మాత్రాన అన్ని దారులు మూసుకుపోయాయని అనుకోవద్దు. వివిధ రంగాల్లో తమదైన ముద్రా వేసి జీవితం లో పైకి ఎదిగిన వారు ఎన్నో రంగాల్లో ఉన్నారు. పిల్లల ఆసక్తిని బట్టి ప్రోత్సహించాలి. పిల్లలు డిప్రెషన్ నుంచి బయటకు రాలేకపోతే మంచి సైకాలజిస్ట్ ను సంప్రదించాలి. విద్యాపరమైన లక్ష్యలను సాధించలేకపోవడం అంటే మనిషి జీవించే అ-ర్హతను కోల్పోవడం కాదని తెలపాలి.స్వభావ సామర్థ్యాల్లో ఏ ఇద్దరూ విద్యార్థులు ఒకే విధంగా ఉండరన్న సత్యాన్ని గ్రహించి తరచూ ఇతరులతో పోల్చకుండా చూడాలి. పిల్లల కోసం పెద్దలు రోజూ కొంత సమయం కేటాయించాలి. వారి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కారం చూపే ప్రయత్నం చేయాలి. విద్యార్థికి ఆసక్తి ఉన్న గ్రూప్ లలో నే జాయిన్ చేయడం ఉత్తమం. పరిమిత అవకాశాలు, అసంఖ్యాక అభ్యర్థుల మధ్య కొనసాగే పోరులో విజయ సంభావ్యతకు సంబంధించిన అవగాహన కల్పించడం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కనీస బాధ్యత.పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవాలని పిల్లలపై ఒత్తిడి చేయడం, హొమ్ వర్క్, స్టడీ అవర్స్, డైలీ ఎగ్జామ్స్, వీక్లీ టెస్ట్... ఇలా కోచింగ్ సెంటర్లలో క్షణం తీరిక లేకుండా విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి తేవడం మంచిది కాదు.విద్యార్థులు డిప్రెషన్ నుంచి బయట పడేందుకు వారిని వ్యాయామం, యోగా మెడిటేషన్ చేయమని ప్రోత్సహించాలి. మోటివేషనల్ బుక్స్, గొప్ప గొప్ప వారి జీవిత చరిత్రలను చదివేలా ఎంకరేజ్ చేయాలి.పరీక్షల రకాలు, వాటి స్వభావాలు, లక్ష్యలు, ప్రణాళికల రూపకల్పనలతో పాటు జీవిత ప్రాధాన్యాన్ని వివరిస్తే, ఓటమిని సైతం గెలుపుగా మలచుకునే విశ్వాసం విద్యార్థుల్లో కలిగించాలి.

–సైబరాబాద్ పోలీస్ కమీషనర్ కార్యాలయం నుంచి జారీ చేయనైనది.

# సర్పంచుల సంఘం చైతన్య సదస్సును విజయవంతం చేయాలి

## -రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి



**చేవెళ్ల జనవరి 06(ప్రజా జ్యోతి):** తెలంగాణ పంచాయతీ ఛాంబర్ ఆధ్వర్యంలో ఈనెల 10న జరిగే జిల్లా సర్పంచుల సంఘం చైతన్య సదస్సును విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం చేవెళ్లలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నూతన సర్పంచులు గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షంచారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు రోడ్లు, డ్రైనేజీలు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, కుల సంఘాల భవనాలు, విద్యాభివృద్ధి, మౌలిక సదుపాయాల అభివృద్ధి సాధించాలనే సంకల్పంతో ముందుకు సాగాలన్నారు. రంగారెడ్డి జిల్లా నుంచి రాష్ట్రానికి అధిక నిధులు వెళ్తున్నాయని, జిల్లా సర్పంచులకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి సర్పంచ్లకు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లక్ష్యలు హామీలు నెరవేర్చేందుకు సర్పంచులందరూ పార్టీలకు అతీతంగా ఐకమత్యంగా ఉండి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి చట్టబద్దంగా, న్యాయబద్ధగా రావాల్సిన నిధులు, విధులు, అధికారాల కోసం సంఘటితంగా పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి రాష్టంలో 1995లో సర్పంచుల సంఘం స్థాపించడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తన అధ్యక్షతన తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఏర్పాటు చేశామన్నారు. సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం పార్టీలకు అతీతంగా ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో తొలి సర్పంచుల సదస్సును రంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 10 వ తేదీన 10 గంటలకు నిర్వహిస్తున్నామని జిల్లాలోని సర్పంచ్ లు పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశం తర్వాత జిల్లా సర్పంచుల సంఘం ఎన్నిక ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షులు రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, చన్వల్లి సర్పంచ్ గుండన్నగారి ప్రభాకర్ రెడ్డి, రావుల పల్లి సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్,అంతరం సర్పంచ్ జుట్టు రామస్వామి, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు పట్టుకొమ్మల నిలవాలి

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి

**షాబాద్ జనవరి 6(ప్రజా జ్యోతి)**కాంగ్రెస్ కార్యకర్తలు పట్టుకొమ్మల పనిచేయాలని కాంగ్రెస్ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సమావేశంలో మాట్లాడుతూ అతి త్వరలో షాబాద్ మండలంలోని అన్ని గ్రామాల కార్యకర్తల యువత సంఘం సభ్యుల నాయకులతో కలిసి పెద్దలు ఎమ్మెల్యే కాలేయాదయ్య మధుసూదన్ రెడ్డి పామెన బీమ్ భరత్ పెద్ద ఎత్తున కార్యకర్తల సమావేశం నిర్ణయించి కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఈ సమావేశముఖ్య గా కాంగ్రెస్ పార్టీ పథకాలు ప్రజలకు ఉపయోగపడ్డాయని వివరించే విధంగా సమావేశం నిర్ణయిస్తామని ఆయన తెలిపారు.




# జైత్వారం గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యం

**జైత్వారం గ్రామాన్ని సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతా**
**గ్రామంలో ఉన్న డ్రైనేజ్ సమస్యను వంద రోజుల్లో పూర్తి చేస్తా**
**వాటర్ సిసి రోడ్లు ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**
**గ్రామ యువత పెడదారి పట్టకుండా గ్రామాభివృద్ధికి కృషి చేయాలి**
**గ్రామంలో నిధులు లేవు సమస్యలు చాలా ఉన్నాయి వాటి పరిష్కారానికి కృషి**
**జైత్వారం గ్రామ సర్పంచ్ బైరు కొండల్ రెడ్డి**
**ఉప సర్పంచ్ దేరంగుల నవీన్ కుమార్**

**మహేశ్వరం, జనవరి 06, (ప్రజా జ్యోతి)** జైత్వారం గ్రామాన్ని సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతా అని జైత్వారం గ్రామ సర్పంచ్ బైరు కొండల్ రెడ్డి,ఉప సర్పంచ్ దేరంగుల నవీన్ కుమార్అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా నన్ను గ్రామ సర్పంచిగా ఓటు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని నిధులు మాత్రం లేవు ఆయన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో సమస్యలు తెలుసుకోవడానికి సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో కలిసి గ్రామంలో ఉన్న అన్ని వార్డులు తిరిగి ఏమేమి సమస్యలు ఉన్నాయో వాటిని రికార్డు చేసి ఎలా పరిష్కారం చేయాలో ప్లానింగ్ చేస్తున్నామని సర్పంచ్ తెలిపారు. ప్రధానంగా అండర్ డ్రైనేజ్,వాటర్, సిసి రోడ్లు ఇలా అనేక సమస్యలు ఉన్నాయని మొదటగా డ్రైనేజీ సమస్యల పరిష్కారం చేయాల్సి ఉందని నేను ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం నేను గెలిచిన 100 రోజుల్లో పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. డ్రైనేజ్ సమస్యను తాత్కాలికంగా పరిష్కారం చేయడం జరుగుతుందని ఆ దశ గా పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. గ్రామంలో యువత పెడదారి పడకుండా గ్రామ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ కోరారు. గ్రామంలో యువత కోసం లైబ్రరీని ఏర్పాటు చేస్తామని అందుకోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామంలో యువత చెడు మార్గాలు వెళితే కఠినమైన నిర్ణయాలు తీసుకుంటామని గ్రామ యువత భవిష్యత్తు లక్ష్యంగా పనిచేస్తామని సర్పంచ్ కొండల్ రెడ్డి అన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పేదల కోసం నిర్మించడం జరుగుతుందని అర్హులైన వారికి మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని అన్నారు. గ్రామంలో ఉన్న ప్రజలంతా నా కుటుంబ సభ్యుల ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా వారి సమస్య పరిష్కారానికి వెంటనే పరిష్కారం చేస్తానని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సంక్షమానికి నిరంతరం కృషి చేస్తానని గ్రామపంచాయతీలో నిధులు లేకున్నా గ్రామ పెద్దలు ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తారని సర్పంచ్ కొండారెడ్డి అన్నారు. అదేవిధంగా గ్రామంలో ఆరోగ్య సమస్యలు లేకుండా ఉండడానికి గ్రామంలో హెల్త్ క్యాంపులు కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం ఉప సర్పంచ్ వార్డు సభ్యుల సహకారం తీసుకొని గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని సర్పంచ్ కొండల్ రెడ్డి అన్నారు. జేత్వారం గ్రామంలో ఏలాంటి పంచాయతీ ఉన్న పోలీస్ స్టేషన్ వరకు వెళ్లకుండా ఇక్కడే పరిష్కారం చేస్తానని అన్నారు. గ్రామాన్ని అన్ని గ్రామ పంచాయతీల కన్నా జైత్వారం గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.



# న్యాయవాదులు సమ సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

**- మాజీ జిల్లా జడ్జి శ్రీ జి అనిల్ కుమార్**
**- ది సైన్స్ క్రాఫ్ట్ అండ్ ఆర్ట్ ఆఫ్ రాయల్ కోర్ట్ అడ్వకేసి**
**పుస్తకాన్ని ఆవిష్కరించిన మాజీ జిల్లా జడ్జ్ అనిల్ కుమార్**



**చేవెళ్ల జనవరి 06(ప్రజా జ్యోతి):** న్యాయవాదులు సమ సమాజ నిర్మాణానికి కృషిచేయాలని రంగారెడ్డి జిల్లా మాజీ జడ్జి శ్రీ జి అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం చేవెళ్ల జిల్లా కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ది సైన్స్ క్రాఫ్ట్ అండ్ ఆర్ట్ ఆఫ్ రాయల్ కోర్ట్ అడ్వకేసి పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్జి అనిల్ కుమార్ పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతం నుండి తెలుగు మీడియం మాధ్యమం ద్వారా వచ్చిన యువ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉద్దేశించి న్యాయవాద వృత్తిలో రాణించటానికి కావలసిన నైపుణ్యాలు మరియు మెలకువలను వివరించారు. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో వివిధ రకాలైన చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కాక్షదారులకు సత్వరన్యాయం అందించేందుకు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా రాబోయే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తనకు ప్రాధాన్యత ఓటు వేసి సపోర్ట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మహేష్ గౌడ్ ఉపాధ్యక్షుడు కృష్ణ గౌడ్ జాయింట్ సైట్రరీ యాదగిరి గౌడ్ స్పోర్ట్స్ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి లైబ్రరీయన్ మల్లేష్ యాదవ్ ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్స్ ప్రకాష్ రవీందర్ సీనియర్ న్యాయవాదులు మధుసూదన్ రెడ్డి సంఘం ఉపేందర్ రెడ్డి యాదిరెడ్డి భాగ్యరెడ్డి జితేందర్ రెడ్డి మల్లేష్ యాదవ్ చంద్రశేఖర్ విట్టల్ గోపాల్ శశి శేఖర్ వెంకటేశం సురేష్ రోజా రెడ్డి రవీందర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి అశోక్ శ్రీనివాస్ నారాయణ జయరత్నం తదితరులు పాల్గొన్నారు. త

# మున్సిపాలిటీ ఎన్నికలపై బీజేపీ సన్నాహక సమావేశం

**- బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి**

**చేవెళ్ల జనవరి 06(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాన్ని నేడు (బుధవారం) ఉదయం 10 గంటలకు చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని వీరయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్నట్లు బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్ హాజరవుతారని పేర్కొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయాన్ని లక్ష్యంగా చేసుకొని వ్యూహాలు, కార్యాచరణపై పార్టీ శ్రేణులతో సన్నాహక సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. కావున భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ పూర్వ అధ్యక్షులు అందరూ తప్పనిసరిగా హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభివృద్ధిపై అసత్యప్రచారాలు మానుకోవాలి

**ఉ బీజేపీ అల్వాల్ సర్కిల్ నాయకుల ఆందోళన**



**బోయిన్‌పల్లి, జనవరి 6 (ప్రజా జ్యోతి):** మేడ్చల్ఉమల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎంపీ ఈటెల రాజేందర్ చేపడుతున్న అభివృద్ధి పనులపై అసత్య ప్రచారాలు మానుకోవాలని బీజేపీ అల్వాల్ సర్కిల్ నాయకులు డిమాండ్ చేశారు. ఎన్నికైన నాటి నుంచి రైల్వే గేట్ల సమస్యలు, తాగునీటి కొరత, సీసీ రోడ్లు, పార్కుల అభివృద్ధి వంటి ప్రజాప్రయోజన పనులపై ఎంపీ నిరంతరంగా కృషి చేస్తున్నారని వారు తెలిపారు. కౌన్సిల్ సమావేశాల్లో ఇతర పార్టీల నేతలు ఈ అభివృద్ధి పనులను తమవిగా చెప్పుకోవడం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని బీజేపీ నాయకులు విమర్శించారు. మేడ్చల్ఉమల్కాజ్‌గిరి, సనత్‌నగర్, సఫిల్‌గూడ ప్రాంతాల్లోని రైల్వే గేట్ల సమస్యల పరిష్కారానికి ఎంపీ స్వయంగా రైల్వే అధికారులతో సమావేశాలు నిర్వహించి పనులు ప్రారంభింపజేశారని స్పష్టం చేశారు. గతంలో ప్రారంభమైన రైల్వే అండర్‌బ్రిడ్జి పనులను ఇప్పుడు ఇతరులు తమ ఖాతాలో వేసుకోవడం అనైతికమని ఆరోపించారు. అల్వాల్ డివిజన్ పరిధిలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ. 7.50 లక్షలతో కొత్త పైప్‌లైన్ ప్రతిపాదనతో పాటు, ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా రూ. 42 లక్షల అభివృద్ధి పనులకు అనుమతులు మంజూరయ్యాయని వివరించారు. ప్రజలే నిజాలను గమనిస్తున్నారని, అవాస్తవ ప్రచారాలకు తావివ్వకుండా వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని బీజేపీ నాయకులు కోరారు. ఈ మీడియా సమావేశంలో మేడ్చల్ఉమల్కాజ్‌గిరి జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు చింతల మాణిక్య రెడ్డి, మాధవ్ మాజీ కౌన్సిలర్, శ్రీనివాస్ వర్మ, మల్లికార్జున గౌడ్, అజయ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సూర్య, కార్తీక్, అనిల్ , శీర్ష, కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ రాష్ట్ర కార్య సమితి సభ్యులుగా కళ్లెం సూర్యప్రకాష్ నియామకం

**- రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కుర్వ మహిపాల్**





**చేవెళ్ల జనవరి 06 (ప్రజా జ్యోతి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలు శంషాబాద్ ఎస్ ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ రాష్ట్ర మహాసభలో చివరి రోజు రాష్ట్ర కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రావుల కృష్ణ ఎన్నిక చేశారు. తెలంగాణ రాష్ట్ర కార్య సమితి సభ్యులుగా కళ్లెం సూర్య ప్రకాష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెండవసారి ఏకగ్రీవంగా కుర్వ మహిపాల్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని ఎంతోమంది పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని రాబోయే రోజుల్లో అందరికీ అందుబాటులో ఉంటూ విద్యార్థి ఉద్యమాలకు రూపకల్పన చేస్తామని తెలిపారు. విద్యార్థులకు ఏ ఆపద వచ్చినా ఏబీవీపీ అండగా ఉంటుందని తెలిపారు. మా పట్ల నమ్మకంతో మాకు అవకాశం కల్పించిన ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షునికి ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# అన్నానగర్‌లో భూగర్భ డ్రైనేజీ సమస్య త్వరలో పరిష్కారం

**కంటోన్మెంట్ సీఈఓ అరవింద్ కుమార్ ద్వివేది హామీ**

**సి ఓ కు వినతి పత్రం అందజేస్తున్న కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా**



**బోయిన్‌పల్లి, జనవరి 6 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ పరిధిలోని వార్డ్ నెంబర్‌ఉ2 అన్నానగర్, మహేందర్ డాక్టర్ గల్లి, రసూల్‌పుర హనుమాన్ ఆలయం పరిసర ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని కంటోన్మెంట్ నామినేటెడ్ మెంబర్ భానుక నర్మదా మల్లికార్జు, స్థానిక నాయకులతో కలిసి కంటోన్మెంట్ సీఈఓ అరవింద్ కుమార్ ద్వివేదిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యల కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను సీఈఓ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సీఈఓ అరవింద్ కుమార్ ద్వివేది, సమస్యను పరిశీలించి త్వరలోనే భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్‌ఉ2 బీజేపీ మాజీ అధ్యక్షులు మాదారపు అశోక్ కుమార్, శ్రీకాంత్ ముదిరాజ్‌తో పాటు అన్నానగర్ బస్తీవాసులు పాల్గొని సమస్యల పరిష్కారానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# యూరియా కోసం రైతులెవ్వరు ఆందోళన చెందవద్దు

**- మండల వ్యవసాయాధికారి రవినాథ్**


**- 1100 ఎకరాల వరి సాగుకు 3,600 బస్తాల పంపిణీ**



**యాచారం, జనవరి 06 (ప్రజాజ్యోతి):** రైతులు వేసిన పంటకు అనుగుణంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఈ నెల 5న మండలంలోని రైతులకు ట్రోన్ల ద్వారా అవసరమైన 450 యూరియా బస్తాలు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి రవినాథ్ తెలిపారు. మంగళవారం రవినాథ్ ఎరువుల దుకాణాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ యాసంగిలో ఇప్పటివరకు 1,100 ఎకరాల వరకు రైతులు వరి నాట్లు వేస్తున్నారని ఇప్పటివరకు 3,600 యూరియా బస్తాలు కొనుగోలు చేశారని (పిఎసిఎస్, ఏఆర్ఎస్కే, హెచ్ఎసిఎ, ప్రైవేట్ డీలర్ల ) వద్ద రైతులు నేరుగా కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. మండల కేంద్రంలోనూ ఆగ్రోస్, మాల్ లో యూరియా 500 బస్తాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. యూరియా కోసం రైతులెవ్వరు కూడా ఆందోళన చెందవద్దని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని చెప్పారు.

చిలకలగూడ సర్కిల్ ఇన్స్పెక్టర్‌తో సమావేశమైన కార్పొరేటర్ డా. సామల హేమ

# బస్సు సర్వీసు కోసం వినతి!



**మేడ్చల్, జనవరి 6 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ డిపో నుండి సిద్దిపేట జిల్లా సింగన్నగూడ గ్రామ జిల్లా పరిషత్ పాఠశాల వరకు నూతన బస్సు సర్వీసు ప్రారంభించాలని మేడ్చల్ డిపో మేనేజర్ ప్రమీలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొక్కొండ గ్రామ 1వ వార్డు సభ్యుడు గోదా అరుణ్ యాదవ్ మాట్లాడుతూ.. బస్వాపూర్ గ్రామం నుండి అనేక మంది విద్యార్థిని,విద్యార్థులు సింగన్నగూడ జిల్లా పరిషత్ పాఠశాల నందు చదవడానికి వస్తుంటారని తెలిపారు. అయితే విద్యార్థులు పాఠశాలకు చేరుకోవటానికి సరైన రవాణా సౌకర్యం లేకపోవటం వల్ల అనేక మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుందన్నా రు అందులోనూ అమ్మాయిలు, అబ్బాయిలు 2కిలోమీటర్లు కాలినడకన పాఠశాలకు రావటం బాధాకరమని, కావున విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికి బస్సు రవాణా సౌకర్యం కల్పించగలరని డిపో మేనేజర్ ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు సభ్యుడు భద్రి భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల అవగాహన కార్యక్రమం

**-అగ్నిప్రమాదాల నివారణపై ఆర్పిఎఫ్ ,జి ఆర్ పి సంయుక్త చర్యలు**



**సికింద్రాబాద్/బోయిన్‌పల్లి, జనవరి 6 (ప్రజా జ్యోతి):** ఇటీవలి అగ్నిప్రమాదాల నేపథ్యంలో ప్రయాణికుల్లో అవగాహన కల్పించేందుకు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, గవర్నమెంట్ రైల్వే పోలీస్ సంయుక్తంగా మంగళవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ప్రత్యేకంగా అయ్యప్ప స్వామి భక్తులకు రైళ్లలో అగరబత్తీలు, ధూపాలు వెలిగించకూడదని అధికారులు సూచించారు. ఇవి అగ్నిప్రమాదాలకు దారితీయవచ్చని, ప్రయాణికుల భద్రతకు తీవ్ర ముప్పుగా మారుతాయని వివరించారు. అదేవిధంగా, డాగ్ స్క్వాడ్ 'బ్లేజ్ఞ సహకారంతో ప్లాట్‌ఫారమ్‌లు, రైళ్లలో అగ్నికి ఆహుతి అయ్యే వస్తువులపై నివారణాత్మక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు తెలిపారు. ప్రయాణికులకు భద్రతా సూచనలుగా, అపరిచితుల నుంచి ఆహారం తీసుకోకూడదని, ప్రయాణ సమయంలో విలువైన వస్తువులు తీసుకువెళ్లకపోవడం మంచిదని, రైలు తలుపుల వద్ద కూర్చోకుండా జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు. అలాగే, అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం రైల్వే టోల్ ఫ్రీ నంబర్ 139కు కాల్ చేయాలని ప్రయాణికులకు వివరించారు. రైల్వే పట్టాల సమీపంలో పిల్లలు గాలిపటాలు ఎగరేయడం, పట్టాలపై ఇనుప రాడ్లు, రాళ్లు వంటి విదేశీ వస్తువులు ఉంచడం వల్ల ప్రయాణికుల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం వాటిల్లుతుందని హెచ్చరించారు. ఇటువంటి చర్యలు చట్టపరమైన నేరాలని, కఠిన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రయాణికుల్లో భద్రతపై స్పష్టమైన అవగాహన పెరిగిందని ఆర్ పి ఎఫ్, జి ఆర్ పి అధికారులు తెలిపారు.



# వేదాద్రి బ్రహ్మోత్సవాలకు మంత్రికి ఆహ్వానం

**తలకొండపల్లి జనవరి06 (ప్రజా జ్యోతి):** తలకొం డపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో వేదాద్రి లక్ష్మ నరసి ం హస్వామి బ్రహ్మో త్సవాలు ఈ నెల 9,10,11తేదీలలో కన్నులపండువగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త శ్రీనివాస మూర్తి తెలిపారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మరియు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావుకు వేదాద్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆలయ ధర్మకర్త శ్రీనివాసమూర్తి నాయకులతో కలిసి మంగళవారం ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. బ్రహ్మోత్సవాలకు మంత్రి వర్యులు హాజరు కావలసిందిగా ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకటరెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ. అంజయ్య గౌడ్, పి. అశోక్ బాబు, బి. నర్సింలు, ఎం. ఏ . అజీజ్, మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం. డి ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు..



# పెట్రోలింగ్, సీసీ మెరాలు, డ్రగ్స్ఉసైబర్ నేరాలపై అవగాహనకు వినతి



**సికింద్రాబాద్/బోయిన్‌పల్లి, జనవరి 6. (ప్రజా జ్యోతి):** డివిజన్ పరిధిలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ చిలకలగూడ సర్కిల్ ఇన్స్పెక్టర్ అనుదీప్ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని లేఖలో కోరారు. ప్రజల భద్రత కోసం సీసీ మెరాల ఏర్పాటు విషయంలో తన వంతుగా పూర్తి సహకారం అందిస్తామని కార్పొరేటర్ డా. సామల హేమ తెలి పారు. అలాగే, కళాశాలలు, పాఠశాలల్లో డ్రగ్స్ దుర్వినియోగం మరియు సైబర్ నేరా లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతూ, ఇందుకు తాను పూర్తిస్థాయిలో సహకరిస్తానని స్పష్టం చేశారు. ఈ ప్రతిపాదనలకు సర్కిల్ ఇన్స్పెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు శైలెందర్, జాకీర్, కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మహేశ్వరం మండల కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నిక

**-కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**- మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు బంగారు గల లాజర్**

**మహేశ్వరం, జనవరి 06,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం మండల కేంద్రంలో బుధవారం రోజున ఉదయం 11:00 గంటలకు వీఆర్ఎస్ కన్వెన్షన్ వత్తుల రఘుపతి కాంప్లెక్స్ నందు కిచ్చన్న గారి లక్ష్మరెడ్డి ఆదేశాల మేరకు మహేశ్వరం మండల విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు బంగారు గల లాజర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఎన్నిక కార్యవర్గం ఎన్నిక జరుగుతుందని మహేశ్వరం మండలంలో కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, మాజీ జెడ్పీటీసిలు, మాజీ ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్, డైరెక్టర్లు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు అందరూ తప్పకుండా హాజరు కావాల్సిందిగా మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు బంగారు గల్లా లాజర్ కోరారు.



# గ్రేవ్‌యార్డ్ క్లీనింగ్, లైటింగ్ ఏర్పాటుకు కార్పొరేటర్ ఆదేశాలు

### -ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్‌లో నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు

**బోయిన్‌పల్లి, జనవరి 6 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్ పరిధిలో మంగళవారం ఓల్డ్ బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌ను ముస్లిం సోదరులు, గ్రేవ్‌యార్డ్ కమిటీ సభ్యులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాబోయే జగనేకరాత్ సందర్భంగా గ్రేవ్‌యార్డ్‌లో పరిశుభ్రత చర్యలు చేపట్టి, తగిన విధంగా లైటింగ్ ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులు కార్పొరేటర్‌ను కోరారు. దీనికి వెంటనే స్పందించిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సంబంధిత అధికారులకు గ్రేవ్‌యార్డ్ క్లీనింగ్ పనులు చేపట్టి, అవసరమైన లైటింగ్ ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, పండుగల సందర్భాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం తమ



బాధ్యత అని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్ మజహర్ హుస్సేన్ మసీదు అధ్యక్షులు మసూద్ పటేల్ ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కార్యాలయాన్ని బోయిన్‌పల్లిలోనే ఏర్పాటు చేయాలి

### - కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ డిమాండ్

**బోయిన్‌పల్లి, జనవరి 6 (ప్రజా జ్యోతి):** ఇటీవల ప్రభుత్వం జీహెచ్ఎంసీ డివిజన్ వార్డుల పునర్విభజనలో భాగంగా కొత్తగా ఏర్పాటు చేసిన బోయిన్‌పల్లి సర్కిల్ కార్యాలయాన్ని స్థానికంగా బోయిన్‌పల్లిలోనే ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్, ఫతేనగర్, ప్రకాష్‌నగర్, మోండా మార్కెట్ తదితర వార్డులకు కేంద్రబిందువుగా బోయిన్‌పల్లి ఉన్నందున సర్కిల్ కార్యాలయం ఇక్కడే ఏర్పాటు చేయడం ప్రజలకు ఎంతో అనుకూలంగా ఉంటుందని అన్నారు. సర్కిల్ కార్యాలయం స్థానికంగా ఉంటే ప్రజల సమస్యల పరిష్కారం వేగవంతంగా జరుగుతుందని, అధికారుల వద్దకు వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండదని తెలిపారు. ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని, కొత్తగా ఏర్పాటు చేసిన బోయిన్‌పల్లి సర్కిల్ కార్యాలయాన్ని బోయిన్‌పల్లి లోనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వం, ఉన్నతాధికారులు సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని కార్పొరేటర్ కోరారు.



# వీబీ- జీ రామ్ జీ చట్టం ద్వారా కనీస వేతనాలకు పూర్తి రక్షణ:

### - ఎన్ఐఆర్‌డీపీఆర్ డీజీ డాక్టర్ నరేంద్ర కుమార్






పాత ఎంజీఎన్ఆర్జీఏ చట్టాన్ని 'వీబీ– జీ రామ్ జీ' చట్టం నీరుగార్చడం లేదు.. మెరుగైన ఫలితాలు లక్ష్యంగా చేపట్టిన దిద్దుబాటు చర్య ఇది: ఎన్ఐఆర్‌డీపీఆర్ ప్రొఫెసర్ డాక్టర్ జ్యోతిస్ సత్యపాలన్ తప్పుడు సమాచారాన్ని అరికట్టడం లక్ష్యంగా.. 'వీబీ– జీ రామ్ జీ' చట్టంపై పీఐబీ ఆధ్వర్యంలో వార్తాలాప్ మీడియా వర్క్‌షాప్‌సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ).. cవికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్, ఆజీవికా మిషన్(గ్రామీణ)c చట్టంపై హైదరాబాద్‌లోని ఐసీఏఆర్– జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థలో మంగళవారం వార్తాలాప్ మీడియా వర్క్‌షాప్‌ను నిర్వహించింది. పాత్రికేయులకు అవగాహన కల్పించడం, ప్రతిపాదిత చట్టంపై వస్తున్న అసత్య సమాచారాన్ని అరికట్టడం లక్ష్యంగా ఈ వర్క్‌షాప్ నిర్వహించారు. జాతీయ గ్రామీణాభివృద్ధి– పంచాయతీ రాజ్ సంస్థ (ఎన్ఐఆర్‌డీపీఆర్) డైరెక్టర్ జనరల్, ఐఏఎస్ డాక్టర్ జి. నరేంద్ర కుమార్, ఎన్ఏఏఆర్ఎం తాత్కాలిక డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాత్రికేయు లనుద్దేశించి డాక్టర్ జి. నరేంద్ర కుమార్ మాట్లాడుతూ... 'వికసిత భారత్‌గా ఎదగాలన్న దేశ ఆకాంక్షలకు అనుగుణంగా.. 2047 నాటికి ఆ లక్ష్యన్ని చేరుకునేలా ఓ స్పష్టమైన ప్రణాళికను వీబీ– జీ రామ్ జీ చట్టం అందిస్తుందన్నారు. "జాతీయ అభివృద్ధి ప్రాధాన్యాలతో గ్రామ పంచాయతీలను అనుసంధానించడం ద్వారా.. ఉపాధి కల్పనలోనూ, సుస్థిర – సమ్మిళిత గ్రామీణాభివృద్ధిలోనూ వీబీ– జీ రామ్ జీ చట్టం కీలక పాత్ర పోషిస్తుంది" అని ఆయన అన్నారు. కనీస వేతనాలు తగ్గుతాయన్న ఆందోళనలను డాక్టర్ నరేంద్ర కుమార్ తోసిపుచ్చారు. కొత్త చట్టం కింద కనీస వేతనాలకు పూర్తి స్థాయి రక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. గ్రామీణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, గ్రామ స్థాయిలో ప్రాథమిక సదుపాయాలను అందించడం వీబీ– జీ రామ్ జీ చట్టం లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జీవన నాణ్యత గణనీయంగా మెరుగుపడుతుందన్నారు. సంస్థాగత సంస్కరణలను ప్రస్తావిస్తూ, మూడు అంచెల్లోనూ ఉన్న పంచాయతీ రాజ్ సంస్థల అధికారిక భాగస్వామ్యం ద్వారా ఈ చట్టం వికేంద్రీకృత ప్రణాళిక, పర్యవేక్షణలను బలోపేతం చేస్తుందని డాక్టర్ జి. నరేంద్ర కుమార్ అన్నారు. పనుల్లో నాణ్యత, జవాబుదారీతనం లక్ష్యంగా.. ఈ చట్టం జిల్లా స్థాయిలో పర్యవేక్షణను మరింత మెరుగుపరుస్తుందని తెలిపారు. నిబంధనల ఆధారంగా రాష్ట్రాలకు కేటాయింపు పద్ధతిని కూడా ఈ విధానం ప్రవేశపెడుతోందనీ, దీంతో నిధుల కేటాయింపుల్లో స్పష్టత పెరగడమే కాకుండా, కేంద్రం – రాష్ట్రాల మధ్య 'సహకార సమాఖ్య' స్ఫూర్తి మరింత బలపడుతుందనీ అన్నారు. కార్మిక సమస్యలపై డాక్టర్ గోపాల్ లాల్ మాట్లాడుతూ.. ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్నప్పటికీ, భారత్ నేడు వ్యవసాయ రంగంలో శ్రామికుల కొరతను ఎదుర్కొంటోందని తెలిపారు. వ్యవసాయం, అనుబంధ గ్రామీణ కార్యకలాపాల్లో కార్మికులను తిరిగి భాగస్వాములను చేయడం ద్వారా.. కొత్త చట్టం ఈ సమస్యను పరిష్కరిస్తుందన్నారు. కచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు అందించడంలో జర్నలిస్టులదే కీలక పాత్ర అని పీఐబీ డిప్యూటీ డైరెక్టర్ మానస్ కృష్ణకాంత్ స్పష్టం చేశారు. వీబీ– జీ రామ్ జీ చట్టంపై తప్పుడు సమాచారం ప్రజల్లోకి వెళ్లకుండా చూసేందుకు ప్రత్యేకంగా ఈ వర్క్‌షాప్ నిర్వహించినట్టు ఆయన తెలిపారు. ఈ చట్టంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని మీడియా ప్రతినిధులను కోరారు. కొత్త చట్టం వీబీ– జీ రామ్ జీని ప్రవేశపెట్టడమంటే పాత చట్టాన్ని నీరుగార్చడం కాదని ఎన్ఐఆర్‌డీపీఆర్ ప్రొఫెసర్ డాక్టర్ జ్యోతిస్ సత్యపాలన్ వ్యాఖ్యానించారు. ఎంజీఎన్ఆర్జీఏ చట్టానికి సవరణలు చేయాల్సిన ఆవశ్యకతను ప్రొఫెసర్ ప్రముఖంగా ప్రస్తావించారు. మెరుగైన ఫలితాలు లక్ష్యంగా చేసుకున్న దిద్దుబాటు చర్యగా దీనిని అభివర్ణించారు. వివిధ పత్రికలు, చానళ్లకు చెందిన జర్నలిస్టులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ఎన్ఏఏఆర్ఎం సీనియర్ అధికారులు, పీఐబీ మీడియా, కమ్యూనికేషన్ అధికారి వి. గాయత్రి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# నేడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

### హాజరు కానున్న పలువురు కాంగ్రెస్ నాయకులు



**శామీర్ పేట్, జనవరి 05, (ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మున్సిపాలిటీ లో నేడు కాంగ్రెస్ పార్టీ కార్యాల యం ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ మంగళవారం ఓ ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోతారం చౌరస్తా వద్ద మధ్యాహ్నం 1గంటలకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యాలయం ప్రారంబోత్సవానికి మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, హరివర్ధన్ రెడ్డి,పిసరి మహిపాల్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నర్సింహులు యాదవ్, గ్రంథలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆర్టిఏ మెంబర్ జైపాల్ రెడ్డి, మేడ్చల్ ఏ బ్లాక్ బి బ్లాక్ అద్యక్షులు వేముల మహేష్ గౌడ్, వేణుగోపాల్ రెడ్డి విచ్చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా మూడుచింతల పల్లి మున్సిపాలిటీ మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు హాజరై ఈ కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని కోరారు.

# టెలికాం కాలనీ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### - ఎమ్మెల్యే మార్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసిన టెలికాం కాలనీ సంక్షమ సంఘం సభ్యులు



**బోయిన్ పల్లి, జనవరి 6. ప్రజా జ్యోతి:** టెలికాం కాలనీ సంక్షమ సంఘం సభ్యులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే మార్రి రాజశేఖర్‌రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీస్తుళ్లారు. ప్రధానంగా టెలికాం కాలనీలోని అంతర్గత రహదారుల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే కాలనీలో చేపట్టిన టూల్ రూమ్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెలికాం కాలనీ సంక్షమ సంఘం అధ్యక్షుడు రమణారెడ్డి, అనిల్ కిషోర్ గౌడ్, విజయశేఖర్, సభ్యులు డీఎన్ రావు, సంజీవ్ రెడ్డి, బ్రహ్మచారి, ప్రమోద్, కొండారెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో సికింద్రాబాద్ యువతి దారుణ హత్య

### మేరీలాండ్‌లో అనుమానాస్పద స్థితిలో మృతి, మాజీప్రియుడిపై అనుమానం



**సికింద్రాబాద్ / బోయిన్‌పల్లి, జనవరి 6 (ప్రజా జ్యోతి):** అమెరికాలోని మేరీలాండ్ రాష్ట్రంలో 27 ఏళ్ల సికింద్రాబాద్ యువతి నికిత గొడిశాల అనుమానాస్పద స్థితిలో హత్యకు గురైంది. ఆమె తన మాజీ ప్రియుడు అర్జున్ శర్మ నివాస అపార్ట్‌మెంట్‌లో మృతదేహంగా లభ్యమైంది. పోలీసుల ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, డిసెంబరు 31వ తేదీ రాత్రి 7.30 గంటల తర్వాత అర్జున్ శర్మ నికితను హత్య చేసినట్లు అనుమానిస్తున్నారు. అయితే హత్యకు గల స్పష్టమైన కారణాలు ఇంకా తెలియరాలేదని అధికారులు తెలిపారు. ఈ ఘటన అనంతరం అర్జున్ శర్మ జనవరి 2న భారత్‌కు పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు. అతడిని పట్టుకునేందుకు ఫెడరల్ అధికారుల సహకారం కోరినట్లు సమాచారం. నిందితుడి కోసం అంతర్జాతీయ స్థాయిలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మృతురాలు నికిత గొడిశాల కుటుంబ మూలాలు సికింద్రాబాద్ ప్రాంతానికి చెందినవిగా తెలుస్తోంది. ఈ వార్తతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడవుతాయని అధికారులు తెలిపారు.

# నూతన సంవత్సరం సందర్భంగా కార్పొరేటర్‌కు శుభాకాంక్షలు



**బోయిన్‌పల్లి, జనవరి 6. (ప్రజా జ్యోతి:** ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్ పరిధిలోని లహరి అపార్ట్‌మెంట్స్, హాస్మత్‌పేట్ వాసులు నూతన సంవత్సరం సందర్భంగా హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షరీఫ్, మహేష్, శ్రీనివాస రావు, అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ స్కూల్స్ అంగన్వాడీలకు అప్పజెప్పాలి

**- అదనపు పనులు, బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలి.**

**- అంగన్వాడి టీచర్స్ యూనియన్ సిఐటియు డిమాండ్.**



**ధారూర్ జనవరి 06(ప్రజా జ్యోతి)**మండలం పరిధిలోని దోర్నాల గ్రామంలో అంగన్వాడి సెంటర్లకు పోటీ సెంటర్లు పెట్టడం సరి కాదని పోటీ సెంటర్లను వెంటనే రద్దు చేసి ప్రీ ప్రైమరీ స్కూల్స్ అంగన్వాడీలకు అప్పజెప్పాలని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శ ఆర్,మహి పాల్ అన్నారు.ఇ సందర్భంగా అయన మాట్లా డుతూ...బిఎల్ఓ లకు ఆన్లైన్ అద నపు పన ులు రద్దు చెయ్యాలి.మండల అధికారుల వేధింపులు ఆపాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలి.కాలి పోస ్టులను వెంటనే భర్తీ చెయ్యాలని అన్నారు దోర్నాల గ్రామం లో ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమర్ సెంటర్ అంగన్వాడి సెంటర్లకు అప్పచెపాలని మంగళవారం మ ండల వి ద్యాధికారి,మండల తహసీల్దార్ లకు వినతి పత్రాలు అందించా రు.లేని ఎడల మండల,జిల్లా వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు ప్రమీల.కార్యదర్శి సుజాత. నాయకు రాలు సునీత. అన్నపూర్ణ .రమాదేవి.పద్మ.కవిత.విజయ లక్ష్మ.అరుణ. పద్మబాయ్. సరస్వతి. కవిత.తదితరులు పాల్గొన్నారు.

# టీయూటీఎఫ్ మోమిన్‌పేట్ మండల నూతన క్యాలెండర్‌ఉ2026 ఆవిష్కరణ



**మోమిన్ పేట్ జనవరి 26 (ప్రజా జ్యోతి)** మోమిన్ పేట్ తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఝఖీ) మోమిన్‌పేట్ మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్‌ఉ2026ను మంగళవారం రోజు మధ్యాహ్నం మోమిన్‌పేట్ మండల ఎంపీడీవో సృజన సాహిత్య, ఎస్సై అరవింద్ మరియు మండల విద్యాధికారి ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు సుభాష్, బుచ్చయ్య, జైపాల్‌తో పాటు సీఆర్పీలు బుచ్చయ్య, శ్రీనివాస్, పద్మారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల సర్వతోభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టి యు టి ఎఫ్ మోమిన్‌పేట్ మండల అధ్యక్షుడు శ్రీ విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీమతి నీలాంబిక, జిల్లా బాధ్యులు కిషోర్, శ్రీనివాస్, అలాగే మండల బాధ్యులు శమంత, సువర్ణ, అనిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - చేవెళ్ల సిఐ ఉపేందర్

**చేవెళ్ల జనవరి 06(ప్రజా జ్యోతి):**సంక్రాంతి పండుగకు ఊరేళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల సీఐ ఉపేందర్ అన్నారు. మంగళవారం పండుగ సందర్భంగా పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుని వెళ్లాలని, దొంగతనాల నివారణ కు పోలీసులు పలు సూచనలు చేశారు. ఇంటిలో విలువైన వస్తువులు బ్యాంకు లాకర్లు భద్రపరుచుకోవాలని సూచించారు. ఇంటిముందు తలుపులకు ప్రధాన ద్వారాలకు సెంట్రల్ లాక్ సిస్టంతో పాటు సెక్యూరిటీ అలారం మోషన్ సెన్సార్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. వాహనాలను ఇంటి ముందు లేదా పార్కింగ్ లోనే ఉంచాలని చక్రాలకు సెంట్రల్ లాక్ సిస్టం అమర్చాలన్నారు. టూ వీలర్ ఫోర్ వీలర్ వరకు జిపిఎస్ ట్రాకర్లు అమర్చుకోవాలి అన్నారు. సోషల్ మీడియాలో ప్రయాణ తాలూకా వివరాలను స్టేటస్ గా పెట్టుకోవద్దని కోరారు. ఇరుగుపొరుగు వారిని మీ ఇంటిపై ఒక కన్ను వేసి ఉంచామని చెప్పాలని, ముందుగానే పేపర్ బాయ్ పాలు వేసే వారిని రావద్దని చెప్పాలని ప్రధాన ద్వారానికి వేసిన తాళాలు కనబడకుండా కర్టన్స్ వేయాలన్నారు. ప్రధాన ద్వారంతో పాటు కిటికీల తలుపు లేదా విధిగా వేయాలని ఒక గదిలో లైట్ వేసి ఉంచాలని




ఇంటికి ఇరువైపులా సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పర్యవేక్షంచాలన్నారు. మీ ఊరికి వెళ్లే విషయాన్ని అపరిచితులతో పంచుకోవద్దు అన్నారు. అనుమానితులు ఎవరైనా మీ కాలనీలో తిరుగుతున్న ఏదైనా అత్యవసర సమయంలో చేవెళ్ల పోలీస్ స్టేషన్ లేదా 100కు కాల్ చేయాలని సీఐ ప్రజలకు సూచించారు.

# గ్రామ పంచాయతీలను తనిఖీ చేసిన డిపిఓ డాక్టర్ జయసుధ



**ధారూర్ జనవరి 06(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని అల్లిపూర్ స్టేషన్ ధరూర్ గ్రామ పంచాయతీ లను జిల్లా పంచాయతీ అధికారి డాక్టర్ జయసుధ మంగళవారం నాడు సందర్శించి వాళ్ల రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...అల్లిపూర్ గ్రామంలో అంగన్వాడి సెంటర్లు రెండు ఉండగా స్వంత భవనాలు లేక అంగన్వాడి సెంటర్ పిల్లలు పాఠశాలలో ఉంటున్నారని పాత గ్రామపంచాయతీ భవనం సిడిపిఓ గారితో పాత గ్రామపంచాయతీ కార్యాలయం తీసుకోవాలని సూచించారు. నర్సరీ పనులు తొందరగా చేయాలని అలాగే గ్రామంలో టాక్స్ వసూళ్లు వెంటనే పూర్తి చేయాలని కేవలం 65% మాత్రమే వసూలు కావడం జరిగిందని పూర్తి స్థాయిలో వసూలు చేయాలని సూచించారు. రికార్డులు అన్ని సక్రమంగా ఉండడంతో గ్రామపంచాయతీ కాం్యదర్శి సునీతను అభినందించారు. అనంతరం స్టేషన్ ధరూర్ గ్రామపంచా యతీ రికార్డులను పరిశీలించిన డిపిఓ గ్రామపంచాయతీ కార్యదర్శి శోభనను అభిన ందించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో శాలువా తో సన్మానించి సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి నర్సింలు. మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లాఖాన్. పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఎర్ర మట్టి అనుమతి లేకుండా ఇష్టంనుసారంగా నడుపుతున్న టిప్పర్లు పట్టించుకోని అధికారులు.

**- అనుమతి లేకుండా అక్రమ ఎర్రమట్టిని తరలిస్తున్న కాంట్రాక్టర్ మధు గౌడ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.**

**- కాంట్రాక్టర్ తో కుమ్మక్కైన ఆర్ఐ పై చర్యలు తీసుకోవాలి.**

**- విపిఎస్ వ్యవసాయకార్మిక సంఘం డిమాండ్**



**యాలాల్ జనవరి 7 ప్రజా జ్యోతి** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఎర్ర మట్టిని తరలిస్తున్న కాంట్రాక్టర్ మధు గౌడ్.కాంట్రాక్టర్ కు వత్తాసు పలుకుతూన్నా ఆర్ఐ చరణ్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని విపిఎస్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో యాలాల మండల తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా విపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి.మల్కయ్య. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప, కుర్మ సంఘం మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ....యాలాల మండలం దేవనూర్ దుబ్బ తండ అనుబంధ గ్రామ పరిధిలోని మల్లన్న కుచ్చులో గత 12 రోజుల నుండి హిటాచితో మరియు మూడు టిప్పర్లలో ఎర్రమట్టిని అక్రమంగా ఎలాంటి అనుమతి లేకుండా ఎర్ర మట్టిని తరలిస్తున్నారు. దేవనూర్ గ్రామపంచాయతీ దుబ్బ తండ గ్రామంలో సర్వేనెంబర్ 184 లో పూర్తిగా దాదాపు పది మీటర్ల లోతులో హిటాచి సాయంతో ఎర్రమట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా ఎర్ర మట్టిని తరలించడం జరిగిందని అన్నారు.ఈ రోజు కులవ్యక్ష వ్యతిరేక పోరాట సంఘం ,వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనుమతి లేకుండా అక్రమ ఎర్రమట్టిని తరలిస్తున్న ప్రదేశాన్ని సందర్శించడం జరిగిందనీ ఇట్టి సమాచారాన్ని స్థానిక ఎమ్మార్వో గారికి సమాచారం ఇస్తే ఆర్ఐ చరణ్ కుమార్ గారిని పంపించడం జరిగిందని.ఇట్టి విషయంపై ఫిర్యాదు చేయగా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హిటాచి మరియు టిప్పర్ల యొక్క తాళాలు తీసుకుని రావడం జరిగింది.అని కాని సాయ టంత్రం ముగుస్తున్నప్పటి పట్టుకున్న యంత్రాలను అటు పోలీస్ లకు అప్పగించకుండా కాంట్రాక్టర్ తో కుమ్మక్కై పట్టుకున్న యంత్రాలను (ఎర్రమట్టి) టిప్పర్లు మరియు ఇతర వాహనం వదిలివేయడం జరిగిందని కాంట్రాక్ట్ తో కుమ్మక్కై ప్రభుత్వ ఆదాయాన్ని గండి ఆర్ఐ చరణ్ కుమార్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఎర్రమట్టిని తర లిస్తున్న కాంట్రాక్టర్ మధు గౌడ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇట్టి విషయంలో ఎమ్మార్వో స్పందించి చర్యలు తీసుకోవాలని లేనిచో పై అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని అన్నారు.



# మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్ కు రాష్ట్ర స్థాయి గుర్తింపు

- సైబర్ వారియర్ ఎండి జావిద్ పాషాకు రాష్ట్రస్థాయి పురస్కారం
- పోలీసుల కృషి ఫలితమే రాష్ట్ర స్థాయి గుర్తింపు
- సైబర్ నేరహిత జిల్లాగా మార్చేందుకు కృషి
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**మోమిన్ పెట్ జనవరి 6(ప్రజా జ్యోతి )** మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్ కు రాష్ట్ర స్థాయి గుర్తింపు రావడం పోలీసుల కృషి అని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అన్నారు. సైబర్ నేరాల నియంత్రణలో మరియు బాధితులకు సత్వర న్యాయం అందించడంలో విశేష ప్రతిభ కనబరిచిన మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ సైబర్ వారియర్ (కానిస్టేబుల్) ఎం.డి. జావిద్ పాషా కు రాష్ట్ర స్థాయి పురస్కారం లభించింది. హైదరాబాద్‌లోని స్టేట్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, సైబర్ సెక్యూరిటీ అడిషనల్ డీజీ షికా గోయల్ చేతుల మీదుగా జావిద్ పాషా ప్రశంసా పత్రం మరియు నగదు బహుమతిని అందుకున్నారు. సైబర్ మోసాలకు గురైన బాధితుల నగదును రికవరీ చేయడంలో మరియు కేసుల ఛేదనలో పోలీస్ అధికారులకు సమన్వయంతో, ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ, చురుగ్గా వ్యవహరించిన జావి ద్ పాషాను వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పోలీసుల కృషికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావడం పట్ల ఎస్పీ హర్షం వ్యక్తం చేస్తూ, ఇదే స్ఫూర్తితో సైబర్ నేర రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఎన్నికల నిర్వహణకు పూర్తి సన్నద్ధత అవసరం

## - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి జనవరి06(ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. వార్డు వారీగా ఓటరు జాబితాలను పక్కాగా సిద్ధం చేయాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ముసాయిదా జాబితా ప్రదర్శించి అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించాలని తెలిపారు. జనవరి 10న తుది ఓటరు జాబితా విడుదల చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలను క్షత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్, ర్యాంపులు వంటి వసతులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా అప్రమత్తతతో విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల విధుల కోసం అవసరమైన సిబ్బందిని గుర్తించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు వివిధ శాఖల జిల్లా అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, మున్సిపల్ కమిషనర్లు జాకీర్ హుస్సేన్, బలరాం నాయక్, వెంకటయ్య, యాదగిరి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం కప్ 2025-26 క్రీడా పోటీలు

## - జిల్లా యువజన క్రీడల అధికారి సత్తార్



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి06(ప్రజా జ్యోతి):** సీఎం కప్ 2025ఉ26 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో గ్రామ, మండల, అసెంబ్లీ నియోజకవర్గం తో పాటు జిల్లా స్థాయిల్లో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి సత్తార్ తెలిపారు. గ్రామపంచాయతీ స్థాయిలో జనవరి 17 నుంచి 22 వరకు అథ్లెటిక్స్, కబడ్డీ, కోకో, వాలీబాల్, యోగ పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం జనవరి 28 నుంచి 31 వరకు మండల స్థాయిలో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, కోకో, వాలీబాల్ మరియు యోగ పోటీలు జరగనున్నాయి. అసెం బ్లీ నియోజకవర్గ స్థాయిలో ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, చెస్, సైక్లింగ్, ఫుట్ బాల్, హ్యాండ్‌బాల్, కబడ్డీ, కోకో, వాలీబాల్ మరియు యోగ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు ఆర్చరీ, అథ్లెటిక్స్, అథ్యపత్య, బ్యాడ్మింటన్, బేస్‌బాల్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, చెస్, సైక్లింగ్, ఫుట్‌బాల్, జిమ్నాస్టిక్స్, హ్యాండ్‌బాల్, హాకీ, జూడో, కబడ్డీ, కరాటే, కోకో, కిక్ బాక్సింగ్, నెట్‌బాల్, పవర్ లిఫ్టిం గ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, టైక్వాండో, వాలీబాల్, రెజ్లింగ్ పోటీలతో పాటు యోగ కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నట్లు సత్తార్ వెల్లడించారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన ఆసక్తి గల యువతీ యువకులు http://satg.telangana.gov.in/cmcup/signup అనే ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

# విరాసత్ చేస్తారా చేయరా నగ్నంగా తాసిల్దార్ కార్యాలయంలో ఆందోళన



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 06 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట మల్కాపూర్ గ్రామానికి చెందిన సత్యం అనే ఒ వ్యక్తి నగ్నంగా హల్చల్ చేశాడు. తన తండ్రి అన్మయ్య నుండి వస్తున్న భూమి ను విరాసత్ కు అప్లై చేసుకోవడంతో విరాసత్ ఫైల్ ను ముందుకు పంపించడం లేదంటూ అర్ధనగ్నంగా కార్యాలయం ముందు హంగామా చేశాడు. మండల తాసిల్దార్ ఇ భూమి వివాదంలో ఉన్నందున విరాసత్ చేయడం సాధ్యం కాదని తాసిల్దార్ సత్యం కు చెప్పినా కూడా వినకుం డా హంగామా చేశాడు సత్యం తండ్రి హనుమయ్య కు ముగ్గురు భార్యలు ఉన్నందున ఈ భూమి విరాసత్ చేయడం నేపథ్యంలో ఇ భూమి కుటుంబ వివాదంలో ఉండటంతో తండ్రి చనిపోయిన తర్వాత రెండో భార్య ఈశ్వరమ్మ కొడుకు సత్యం. విరాసత్ కు అప్లై చేయగా కొన్ని రోజుల నుండి తాసిల్దార్ కార్యాలయనీకి ఎన్ని సార్లు తిరిగిన లాభం లేదని అర్ధ నగ్నంగా కార్యాలయం ముందు హంగామా చేశారు.




# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సురేష్ డైరెక్టర్ మహేందర్ రెడ్డి

**బషీరాబాద్ జనవరి 06 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తలారి సురేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహేందర్ రెడ్డి అన్నారు. మంతట్టి గ్రామంలో మంగళవారం రోజు అబశ్రీశ్రీ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తలారి సురేష్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బుయ్యాని మనో హర్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో మాట ఇచ్చిన ప్రకారంగా మం తటి నుంచి నారాయణపూర్, జీవన్గి టు మంతటి వరకు ఆరు కోట్ల నిధులు మంజూ రు చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా మా గ్రామానికి 30 ఇం దిరమ్మ ఇండ్లు సుమారు కోటి 50 లక్షలు రూపాయలు ఇండివిజువల్ గా ఇవ్వ డం జరిగిందని, ప్రతి ఇంటికి 200 యూనిట్ కరెంటు ఫ్రీ, 10 సంవ త్సర ంలో ఆర్ఎస్ పార్టీ హయంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒకరికి రేషన్ కార్డు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. మహి ళలకు బస్సు ఫ్రీ 500 కు గ్యాస్ సిలిండర్ ఎన్నో పథకాలతో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో అ భివృద్ధి పథకంలో ముందుకు వెళ్తున్నామని అన్నారు. గత రెండు మూడు రోజుల క్రితం బి ఆర్ ఎస్ పార్టీవారు సీసీ రోడ్స్ బోర్ వేయిం చమని చెప్పడం జరిగింది కానీ బోరు మాజీ ఎమ్మెల్యే నారాయణరావు హయ లో వేయించమని గుర్తు చేశారు. ఎవరైనా సరే చేసిన అభివృద్ధి చెప్పుకోవడం మంచిది కానీ లేనిపోని ఆరోపణలు చేయడం మంచిది కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్, రాజు మహిపాల్ రెడ్డి, రాములు అంజిలప్ప ,నరేష్ ,జగదీ ష్ మొగలప్ప ,నరేష్ ,మోహన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పరుశురాం, హనుమంత్ రెడ్డి ,నరేందర్ రెడ్డి, జెగ్గు, తదితరులు పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం

## -నేటి నుండి 11 వరకు మరమ్మత్తులు

## -వివరాలు వెల్లడించిన మిషన్ భగీరథ అధికారులు




**తాండూరు జనవరి 6 ప్రజా జ్యోతి** :- వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం లోని తాండూర్, పెద్దేముల్, బషీరాబాద్, యాలాల,తదితర మండలాల పరిధిలోని గ్రామాల తో పాటు,తాండూరు మున్సిపాలిటీ పరిధిలో నీటి సరఫరా కు అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు. నేటి నుండి ఈనెల 11 వరకు మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పాడటానికి పలు మరమ్మత్తు పనులు చేయాల్సి ఉందని మిషన్ భగీరథ ఇన్చార్జి ఏఈ జోయల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగాయెల్లోర్ నుండి గౌరిదేవిపల్లి వరకు ఉన్న పైప్ లైన్-1 లోని బటర్ఫ్లై వాల్వ్‌లో లీకేజ్ కారణంగా, లైన్-1 పూర్తిగా నీటి సరఫరా నిలిపివేయ డం జరుగు తుందన్నారు. 07 జనవరి 2026 నుండి 11జనవరి 2026 వరకు నీటి సరఫరా పంపు మోటర్లు నిలిపివేయడం జరుగుతుంద న్నారు. ఇట్టి విషయాన్ని ఆయా గ్రామాల సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు ,మున్సిపాలిటీ కమీషనర్ ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. తాండూరు నియోజకవర్గానికి మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరాలో అంతరాయము కల్గుతుందనే దానిపై ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు సహకరించాలని కోరారు. కావున అన్ని గ్రామాల ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. అలాగే ఆయా గ్రామాల పరిధిలో ప్రత్యామ్నాయంగా మంచినీటి సరఫరా ఏర్పాటు చేసేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - సర్పంచ్ దుర్గంచెరువు మల్లేశం



**బంట్వారం జనవరి 6(ప్రజా జ్యోతి)** ఉచిత వైద్య శిబిరాన్ని బంట్వారం గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ దుర్గంచెరువు మల్లేశం అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,,, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వారి సహకారంతో బైబిల్ మిషను ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరగడం ఆనందంగా ఉందని ఎవరికి ఏ సహాయం కావాలన్నా చేయాలన్న గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సంప్రదించవచ్చని అన్నారు, ఈ ఉచిత వైద్య శిబిరాన్ని బంట్వారం గ్రామ ప్రజలు సాద్వినియోగం చేసుకోవాలని వైద్య శిబిరాలలో భాగంగా బీపీ షుగర్ గుండె కంటి సమస్యలను పరీక్షరించి అందుకు తగ్గ టెస్టులు కూడా ఉచితంగా చేసి ఉచితంగా మందులు అందజేస్తారని ఈ అవకాశం 2 రోజులు మాత్రమే ఉంటుందని ఈ అవకాశం కల్పించిన గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ రెవరెండ్ జాన్ క్రీస్తు దాసు ను ప్రత్యేకంగా అభినందించారు.

# అప్పరెడ్డి గూడా గ్రామంలో సొంత నిధులతో అభివృద్ధి పనులు

## గ్రామస్తుల మన్ననలు పొందుతున్న సర్పంచ్ కుప్పే పద్మ గౌడ్



**మొయినాబాద్: జనవరి 6 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండలంలోని అప్పరెడ్డి గూడ గ్రామ అభివృద్దే లక్ష్యంగా కొత్తగా ఎన్నికైన సర్పంచ్ కుప్పే పద్మ గౌడ్ పదవిలోకి వచ్చిన కొద్ది రోజులకే చేతల్లో పనులు ప్రారంభించి గ్రామస్తుల ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రభుత్వ నిధులు వచ్చే వరకు ఎదురుచూడకుండా, సొంత నిధులతోనే (దాదాపు 1లక్ష 50వేలు నిధులు )గ్రామంలో అత్యవసర అభివృద్ధి పనులు చేపట్టడం విశేషంగా మారింది.గ్రామంలో సంవత్సరాలుగా సమస్యగా మారిన మురుగు కాలువలను పూర్తిగా శుభ్రం చేయించారు. దీని వల్ల దుర్వాసన, దోమల బెడద తగ్గడ మే కాకుండా, వర్షాకాలంలో నీరు నిలిచే సమస్యకు కూడా పరిష్కారం లభించింది. అలాగే కరెంటు స్తంభాల వద్ద ప్రమాదకరంగా మారిన చెట్ల కొమ్మలను నరికివేయించి, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు.ఇక గ్రామ ంలోని ప్రధాన వీధులు, అంతర్గత రహదారులు, ప్రజావసరాల ప్రాంతాల్లో విధుల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, పారిశుధ్య పనులను ముమ్మరం చేశారు.అంత మాత్రమే కాకుండా బడిపిల్లల బంగారు భవిష్యత్తును ముందే గ్రహించి పాఠశాల ఆవరణంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి చుట్టు ప్రహరీ నిర్మించారు. ఈ పనులన్నీ సర్పంచ్ సొంత నిధులతోనే చేయించడంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మాటలతో కాదు, పనులతోనే అభివృద్ధి చూపిస్తాం" అన్న సర్పంచ్ నిబద్ధత గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. కొత్త సర్పంచ్ తీసుకుంటున్న చొరవతో గ్రామం అభివృద్ధి బాట పట్టిందని గ్రామస్తులు అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు జరగాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ అభివృద్ధి కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర గణేష్,వార్డు సభ్యులు బాకారం ఎట్టమ్మ,బంటు దీపికారాణి,ఎర్ర మహేష్,మాజీ సర్పంచ్ కొడుకు జమున కరణ్ కుమార్, గ్రామస్తులు ఊరడి ఆంజనేయులు,ఎర్ర కిష్టయ్య,చేగురి లక్ష్మయ్య, ఎర్ర నాగయ్య, ఎర్ర నర్సింహా, ఎర్ర సునీల్ కుమార్, ఉగ్గి సురేష్,ఎర్ర అనిల్ కుమార్, ఎర్ర చంద్రశేఖర్, జమున మానికేశ్వర్ తదితరులున్నారు,



# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొన పోలీసులు.



**యాలాల జనవరి 6( ప్రజా జ్యోతి)** యాలాల మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్లను అగనూరు గ్రామ శివారులో అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు.TS34K5892, TS34D0510 ,మరొక జాన్డీర్ ట్రాక్టర్) బెన్నూరు గ్రామంలో TS34H9994) కొకట్ TS34T6331గ్రామంలో మొత్తం ఐదు ఇసుక ట్రాక్టర్లను తన సిబ్బందితో కలిసి పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విట్టల్ రెడ్డి తెలిపారు.

# ఇంటింటి సర్వే లో బిఎల్వో లకు సహకరించండి

## - కోటపల్లి ఎమ్మార్వో శ్రీనివాస్.



**కోటపల్లి, జనవరి 06(ప్రజా జ్యోతి):**మండల వ్యాప్తంగా ప్రజలందరూ తమ తమ గ్రామాల్లో ఉన్న ఓటరు లిస్ట్ లలో ఉన్న తప్పులను సరిచేసుకోవాలని అనగా మీ ఓటు వేరే వేరే గ్రామాల్లో ఉండడం వేరే బూత్ లో ఉండడం బార్య ఒక దగ్గర భర్త ఒక వద్ద ఉండడం అలాగే పెళ్లైన అమ్మాయిల ఓటు విషయంలో ఉండే ఇబ్బందులను తొలగించుకోవడంలో అధికారులు తీసుకునే తగు జాగ్రత్తలను వంటి వివిధ అంశాలకు సంబంధించి సీఈవో చీఫ్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ ఆదేశానూసారంగా బిఎల్వో లు వారి వారి గ్రామాలలో ఎస్ఐఆర్ ఓటర్ లిస్ట్ మ్యాపింగ్ ఇంటి ఇంటి సర్వే లో భాగంగా బిఎల్వో ఇంటి వద్దకు వచ్చినప్పుడు పెళ్లయి వేరే ఊరికి ఇచ్చిన అమ్మాయిల ఓటర్ ఐడి కార్డు తెప్పి ంచుకుని బిఎల్వో లకు చూయించి ఎస్ఐఆర్ మ్యాపింగ్ కు సహకరించాలని ఈ సమావేశం సందర్భంగా ఎమ్మార్వో శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో తో పాటు ఎంపిడిఓ హేమంత్, డిప్యూటీ తహసీల్దార్ ఎంపీవో తదితర శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# కేసారం గ్రామానికి వెలుగుల పండుగ నూతన సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య చేతుల మీదుగా ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు



**మోమిన్ పెట్ జనవరి 6 (ప్రజా జ్యోతి** కేసారం గ్రామంలో అభివృద్ధి పనులకు నూతన దిశ చూపిస్తూ, నూతన సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య ఆధ్వర్యంలో గ్రామవంతా కొత్తగా ఎల్ఈడీ వీధి దీపాలు ఏర్పాటు చేశారు. రాత్రివేళల్లో గ్రామానికి మరి ంత వెలుగు, భద్రత కల్పించేలా చేపట్టిన ఈ కార్యక్ర మం గ్రామ ప్రజల నుంచి ప్రశంసలు పొందుతోంది.ఈ సందర్భంగా గుజ్జరి కిష్టయ్య మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజల భద్రత, సౌకర్యాల కోసం ఆధునిక సదుపాయాలను క్రమంగా అందుబాటులోకి తెస్తా మని తెలిపారు. ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు వల్ల విద్యుత్ ఆదా జరగడంతో పాటు, గ్రా మంలో రాత్రి వేళల్లో ప్రవ ాదాలు, అసాంఘిక కార్యకలాపాలు తగ్గుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమ ంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవం తం చేశారు. గ్రామ అభివృద్ధి దిశగా తీసుకున్న ఈ ముందడుగుకు గ్రామస్తులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.